


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

కర్నూలు నంద్యాల

సోమవారం | 16 ఫిబ్రవరి 2026

పేజీలు 8



## జయ జయ శంకర..

# భక్త శుభంకర



బ్రహ్మమురారి సురార్చిత లింగం..నిర్మలభాసిత శోభిత లింగం.. జన్మజదుఃఖవినాశక లింగం.. తత్ప్రణమామి సదాశివ లింగం.. అంటూ ఆ పరమేశ్వరుడి ఎదుట. భక్తజనం ప్రణమిల్లింది.జయ జయ శ్రీశైల లింగ చక్రవర్తి..నమో నమఃఅంటూ భక్త కోటి కీర్తిస్తుండగా..శ్రీగిరి క్షేత్రం పరవశించిపోయింది.పవిత్ర శివరాత్రి వేశ నంది వాహనంపై విహరించిన మల్లన్న ఆతర్వాత పాగా కట్టుకుని పెళ్లి పీటలెక్కి బ్రామరీని వివాహ మాడగా అశేష భక్తులు కనులారా వీక్షించి తరించిపోయారు.

- శ్రీశైలంలో అంబరాన్నంటిన బ్రహ్మోత్సవ శోభ
- పాగాలంకరుడైన శ్రీశైల మల్లికార్జునుడు
- స్వామివారి లింగోద్భవకాల మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం
- కనుల పండువగా ప్రభోత్సవం, నందివాహనసేవ
- మల్లన్న చెంత జాగారణ చేసిన భక్తకోటి
- నేడు స్వామి అమ్మవార్లకు రథోత్సవం,తెప్పోత్సవం



నంది వాహనం పై ఆశీనులైన స్వామి అమ్మవార్లు

2లో



శ్రీశైలం మల్లికార్జున స్వామి అమ్మవార్లకు ప్రభోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం

## ఓంకార నామస్మరణలతో ప్రజ్వరిల్లిన

# మహానంది క్షేత్రం

- మహాద్భుతం లింగోద్భవ దర్శనం
- మయూర-నంది వాహనాల పై విహరించిన స్వామి వారు
- భక్తులతో కిటకిటలాడిన మహనంది క్షేత్రం..
- పలు కుల సంఘాల అన్నదానాలు

**మహానంది, మేజర్‌న్యూస్ :** మహానంది పుణ్యక్షేత్రం అశేష భక్త జనవాహి ణి ఓంకార నామస్మరణలతో ప్రజ్వరిల్లిపోయింది. ఆదివారం మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా జాగారం రోజున భక్తులు వేలాదిగా తరలివచ్చారు. మిగతా 2లో



మయూర వాహనంపై స్వామి వార్ల గ్రామోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం

## ఈ తరం యువత ప్రధాని మోడీని ఆదర్శంగా తీసుకోవాలి

-మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ.వెంకటేష్



4లో

విజేతలకు బహుమతులు అందచేస్తున్న రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్

## శివపంచాక్షరి నామంతో మారుమ్రోగిన కాల్వబుగ్గ

- కాల్వ గ్రామం నుండి కాల్వబుగ్గకు వరప్రయాణమై చేరుకున్న స్వామి,అమ్మవారు

**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్ :** మహా శివరాత్రి పురస్కరించుకుని కాల్వ బుగ్గలో వెలసిన శ్రీ భ్రమరాంబిక బుగ్గ రామేశ్వర స్వామి క్షేత్రానికి భక్తులు పోటెత్తారు. శివ పంచాక్షరి నామస్మరణతో ఆలయ ప్రాంగణం మారుమ్రోగింది.ఆదివారం తెల్లవారుజాము నుంచి భక్తులు కోనేరులో స్నానాలు ఆచరించి స్వామి వారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. మిగతా 3లో



స్వామి వారి ఉత్సవ మూర్తులు

## శివనామస్మరణతో మారుమ్రోగిన యాగంటి

- శ్రీ ఉమా మహేశ్వరులకు పట్టువస్త్రాలు సమర్పించిన మంత్రి బిసి దంపతులు
- యాగంటి ఆలయాన్ని అభివృద్ధి చేస్తాం
- రాష్ట్ర రోడ్లు,భవనాల శాఖ మంత్రి బిసి.జనార్ధన్‌రెడ్డి



పట్టువస్త్రాలు సమర్పిస్తున్న మంత్రి బి.సి దంపతులు

**బనగానపల్లెరూరల్‌మేజర్,న్యూస్:** ఎర్రమల కొండల్లో వెలిసిన యాగంటి శ్రీ ఉమా మహేశ్వరస్వామి దేవస్థానం ఆదివారంనాడు శివనామస్మరణతో మారుమోగింది. యాగంటి ఉమామహేశ్వరులను దర్శించుకోవడానికి రాష్ట్ర నలుమూలల నుండి భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చారు. యాగంటి ఆలయ ఛైర్మెన్ బండి మౌలీశ్వర రెడ్డి, ఈ.ఒ పాండురంగారెడ్డి ఆధ్వర్యంలో దర్శనానికి వచ్చే భక్తుల కోసం అన్ని ఏర్పాట్లను పూర్తి చేయడం జరిగింది. మిగతా 3లో

# జయ జయ శంకర..భక్త శుభంకర

**శ్రీశైలం,మేజర్ న్యూస్:** నల్లమల దారుల్లో శంభో శంకర హరోం హర.. ఓం నమఃశివాయ...నినాదాలు హోరెత్తు తుండగా ఇల కైలాసమైన శ్రీశైల మహాపుణ్య క్షేత్రంలో దేదీప్యమానంగాఆధ్యాత్మిక వెలుగులు విరాజిల్లుతుండ గా.. మహా శివరాత్రి బ్రహ్మోత్స సంబరాలు అంబరాన్ని తాకాయి. శివరాత్రి పర్వదినం ఆదివారం శ్రీగిరులు భక్త జన సంద్రం ఉప్పొంగి భక్తి భావం ఎగిసి పడింది. శివ రాత్రి జాగారణ చేసి మల్లన్నను దర్శించుకునేందుకు లక్షలాది మంది భక్తులు తరలిరాగా బ్రహ్మోత్సవ వైభ వాన్ని చూసేందుకు రెండు కనులు చాలడం లేదు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఎనిమిదవ రోజు ప్రభోత్సవం, నందివాహన సేవ,పాగాలంకరణ, కళ్యాణోత్సవం కను ల పండువగా సాగాయి.శివరాత్రి తర్వాతి రోజు జరిగే రథోత్సవ నిర్వహణకు వీలుగా ముందస్తుగా ప్రభోత్స వం జరుపుతారు.సుగంధ పుష్పాలతో ప్రభను అలంకరించారు.స్వామి అమ్మవార్ల ఉత్సవ మూర్తులను వెండిపల్లకీలో ఆలయ ఆలయ ప్రదక్షిణ చేయించి క్షేత్ర ప్రధాన వీధుల్లోకి తోడ్కొని వచ్చారు. అనంతరం ప్రభపై ఉత్సవ మూర్తులను ఉంచి అర్చకులు, వేదపండితులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ప్రభోత్సవం గంగాధర మండపం నుంచి నందిమండపం వరకు సాగింది.ప్రభోత్సవాన్ని భక్తులు కనులారా తిలకించి స్వామి అమ్మవార్లను దర్శించుకుని తరించారు.

**నందివాహనంపై విహరించిన మల్లన్న :** శ్రీభ్రమరాంబ సమేతుడైన మల్లికార్జునుడు నంది వాహనంపై విహరిం చారు. ఉభయ దేవాలయాల ప్రాంగణంలో అక్కమహా దేవి అలంకార మండపంలో నందివాహనసేవ నిర్వహించారు.నందివాహనాన్ని ప్రత్యేకంగా అలంకరిం చి ఉత్సవ మూర్తులను తోడ్కొని వచ్చే ఆశీనులను చేశారు.ఉభయ దేవాలయాల ప్రధానార్చకులు, వేదపం డితులు ప్రత్యేక పూజా హారతులను ఇచ్చి పూజలు నిర్వహించారు.నందివాహనంపై కొలువైన ఆది దంప తులనుఆలయప్రదక్షిణ ద్వారాఊరేగింపు నిర్వహించా రు.ఈ ఊరేగింపులో వివిధ జానపద కళాకారుల నృత్య ప్రదర్శనలు భక్తులను ఆకట్టుకున్నాయి.

**లింగోద్భవకాల మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం :** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని రాత్రి 10 గంటల నుంచి స్వామివారికి లింగోద్భవ మహా న్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం జరిపించారు. నిష్ణాతు లైన అర్చక స్వాములు,వేద పండితులు మహాన్యాస పూర్వకంగా రుద్ర మంత్రాలను పఠిస్తుండగా జ్యోతిర్లిం గ స్వరూపుడైన స్వామివా అభిషేకం జరిపించారు. ఆలయ ప్రాంగణంలోని పవిత్రమైన మల్లికాగుండంలోని జలాలతో పంచామృతలతో,ఫలోదకాలతో అభిషేకం నిర్వహించారు.

**అద్భుతంపాగాలంకరణ :**లింగోద్భవకాల మహాన్యాసపూర్వ క ఏకాదశ రుద్రాభిషేకం ప్రారంభమైన వెంటనే పాగాలంకరణ ప్రారంభమైంది.బ్రహ్మోత్సవాలలో జరిగే ఈ పాగాలంకరణకు ఎంతో విశిష్టత ఉంది.మన వివా హాల్లో పెండ్లి కుమారునికి తల పాగ చుట్టడం ఒక సంప్రదాయం.ఈ ఆచారమే శ్రీశైల ఆలయంలో పాగాల ంకరణ పేరుతో అనవాయితీగా కొనసాగుతుంది. ఈ పాగా గర్భాలయ విమాన శిఖరం నుంచి ముఖ మండపంపైవుండే నవ నందులను అనుసంధానం చేస్తూ అలంకరించబడుతుంది ఆదివారం రాత్రి 10 గంటలకు ఆలయంలోని విద్యుత్ సరఫరాను నిలిప వేయగా బాపట్ల జిల్లా హస్తినాపురానికి చెందిన పృథ్వీ వెంకటేశ్వర్లు వారసుడు సుబ్బారావు దిగంబరుడై తాను స్వయంగా నేసి తెచ్చిన పాగతో పాటు వివిధ ప్రాంతా లకు చెందిన భక్తులు సమర్పించిన పాగాను కూడా స్వామివారికి అలంకరించారు.అధిక సంఖ్యలో పాగాలు భక్తులు స్వామివారికి సమర్పించారు. పాగాలం కరణ జరుగుతున్నంత సేపు ఆలయంలో ఓంనమః శివాయ అంటూ శివ నామస్మరణ మారుమోగింది.

**కమనీయం మల్లన్న కళ్యాణం :** రాత్రి 12 గంటల సమయంలో స్వామి అమ్మవార్ల కళ్యాణోత్సవం కనుల పండువగా జరిగింది. ముందుగా కళ్యాణానికి కంకణా లను,స్వామి అమ్మవార్ల ఆభరణాలను,యజ్ఞోపవీతాన్ని, బాషికాలను ఊరేగింపుగా కళ్యాణ వేదిక వద్దకు తీసుకొ వచ్చారు. కళ్యాణోత్సవంలో స్వామివారు పట్టువస్త్రాన్ని దరించి,తలపై ఒకవైపు గంగమ్మను,మరోవైపు నెలవంకను,మెడలో రుద్రాక్ష మాలను,నుదుట విభూది రేఖలను,పట్టువస్త్రాలను ధరించి సెండ్లికుమారునిగా ముస్తాబు చేశారు.అమ్మవారు ముదురు ఎరుపురంగు పట్టు వస్త్రాలను ధరించి,నుదుట కళ్యాణ తిలకాన్ని, బుగ్గన చుక్కను. సూర్యాభరణాలను ధరించిన భ్రమ రాంబాదేని పెళ్లి కూతురుగా ముస్తాబై స్వామివారితో కలిసి అర్ధరాత్రి 12 గంటలకు వెండి పల్లకీలో పెండ్లి మండపానికి చేర్చగా కళ్యాణ వేడుకను వైభవంగా నిర్వహించారు. శ్రీభ్రమరాంబా మల్లికార్జున స్వామి అమ్మవార్ల వివాహ వేడుకను తిలకించిన భక్తులు పరవశించిపోయారు.ఈ కళ్యాణ మహోత్సవంలో ఆల య అధికారులు,అర్చక స్వాములు, ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు భక్తులు పాల్గొన్నారు.

**మల్లన్న దర్శనానికి పోటెత్తిన భక్తులు :** స్వామి అమ్మవార్లను దర్శించుకునేందుకు ఆదివారం భక్తులు పోటెత్తారు. ఆలయ అధికారులు ఆలయ పూజావేళల్లో మార్పులు చేశారు.వేకువజాము 2.30 గంటల నుండి దర్శనానికి భక్తులను అనుమతించారు. ఉచిత దర్శన క్యూలైన్ క్షేత్ర ప్రధాన వీధుల వద్దకు చేరింది. స్వామివారి దర్శనానికి సుమారు ఆరు గంటల సమయం పట్టింది క్యూలైన్లో వేచి ఉన్న భక్తులకు దేవస్థానం ఉచితంగా తాగునీరు, పాలు,అల్పాహారాన్ని అందించింది.కొందరు భక్తులు ఉపావాస దీక్ష చేపట్టి ఉదయం నుంచి రాత్రి వరకు ఎటువంటి ఆహారం తీసుకోకుండా శివ నామస్మరణ చేశారు.శివ మాలను స్వీకరించిన భక్తులు జ్యోతిర్ముడిని సమర్పించారు,పాగాలంకరణ తిలకించిన శివ స్వాములు శివమాలధారణ విరమించారు.

**నేడు రథోత్సవం,తెప్పోత్సవం :** బ్రహ్మోత్సవాల్లో తొమ్మిదవ రోజు సోమవారం శ్రీభ్రమరాంబా సమేత మల్లికార్జున స్వామికి రథోత్సవం నిర్వహిస్తారు.రాత్రి 8 గంటలకు ఆలయ పుష్కరిణి వద్ద స్వామి అమ్మవార్ల ఉత్సవ మూర్తులకు తెప్పోత్సవం నిర్వహిస్తారు.

## మైదానం ఏదైనా.. ప్రత్యర్థి ఎవరైనా.. గెలుపు భారత్‌దే

**కర్నూల్ క్రైమ్ మేజర్ న్యూస్ :** మైదానం ఏదైనా.. ప్రత్యర్థి ఎవరైనా.. గెలుపు మాత్రం భారత్‌దే! ఏకపక్షంగా సాగిన భారత్ పాకిస్తాన్ టి20 మ్యాచ్ లో భారత్ ఘన విజయం సాధించింది. ఆదివారం కొలంబోలోని ప్రేమదాస స్టేడియంలో జరిగిన ఇండియా పాకిస్తాన్ టి20 వరల్డ్ కప్ 2026 హై-వోల్టేజ్ మ్యాచ్‌లో భారత్ ఘన విజయం సాధించింది.టాస్ ఓడి మొదట బ్యాటింగ్ చేసిన భారత్, నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 175 పరుగులు చేసింది. అనంతరం 176 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన పాకిస్థాన్, భారత బౌలర్ల ధాటికి తట్టుకోలేక తక్కువ పరుగులకే కుప్పకూలింది.

**కర్నూలులో అంబరాన్నంటిన క్రికెట్ ప్రేమికుల సంబరాలు :** భారత్ పాకిస్తాన్ మధ్య టి20 క్రికెట్ పోటీలు జరుగుతుండడంతో ప్రజలు సాయంత్రం నుంచి టీవీలకు అతుక్కున్నారు.టి20లో భారత్ గెలు పొందడంతో కర్నూలు పట్టణ ప్రజల సంబరాలు అంబరాన్నంటా యి.దీంతో పట్టణంలోని క్రికెట్ ప్రేమికులంతా కర్నూలులోని రాజ్ విహార్ సెంటర్లో సంబరాలు జరుపుకున్నారు.

## శివనామస్మరణతో మారుమ్రోగిన శివాలయాలు

**ఉయ్యాలవాడ, మేజర్‌న్యూస్ :**
మహాశివరాత్రి పర్వదినాన్ని మండలంలోని అన్ని గ్రామాల్లో ఆదివారం భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. మండల కేంద్రంలోని అగస్త్యేశ్వర ఆలయం, మాయలూరులోని భీమలింగేశ్వర ఆలయం, ఇంజేడు గ్రామంలోని భోగేశ్వర ఆలయం, రూపనగుడిలోని రూపేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు, అలంకారాలు నిర్వహించారు. పగలంతా ఉపవాసం ఉండి రాత్రి దేవాలయాల వద్ద జాగరణ చేశారు. అగస్త్యేశ్వర స్వామికి ప్రత్యేక అలంకారం, మహాన్యాసపూర్వక రుద్రాభిషేకం లింగోద్భవ కాలంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పాల్గొన్న భక్తులందరికి వడపప్పు, పాణకం పంపిణీ చేశారు.

# ఓంకార నామస్మరణలతో ప్రజ్వరిల్లిన మహానంది క్షేత్రం

(మొదటి పేజీ తరువాయి)

క్షేత్ర పరిసర ప్రాంతాలు ఎటుచూసినా భక్త జనవాహినితో కిటకిటలాడాయి. ఉదయం నుంచే భక్తులు క్షేత్రానికి తరలి రావడంతో ఆలయంలోని క్యూలైన్లు భక్తులతో నిండిపోయా యి. శ్రీ గంగా కామేశ్వరీ సమేత మహానందీశ్వర స్వామి వార్ల దర్శనానికి దాదాపు 3 గంటల పాటు సమయం పట్టింది. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకున్న ఆలయ ఈఓ శ్రీనివాస్ రెడ్డి సిబ్బందిని అప్రమత్తం చేస్తూ భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా పర్యవేక్షణ చేశారు.

**ఆర్డీఓ, ఏఎస్పీ క్షేత్ర పరిశీలన :** మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా మహానంది క్షేత్రానికి వచ్చిన భక్తులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా తీసుకోవాల్సిన చర్యలపై నం ద్యాల ఆర్డీఓ విశ్వనాథ్, ఏఎస్పీ జావలి ఆలయంలో పర్య వేక్షణ చేశారు. క్షేత్ర పరిసర ప్రాంతాలను పరిశీలించి ఆల య సిబ్బందికి సూచనలు చేస్తూ శానిటేషన్‌పై శానిటేషన్ సిబ్బందికి సూచనలను నంద్యాల ఆర్డీఓ చేశారు. భక్తులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించాలని ఏఎస్పీ జావలి పోలీసు సిబ్బందికి సూచనలు చేస్తూ ఆలయంలో పర్యవేక్షణ చేశారు.

**భక్తుల సేవలో వైద్య శిబిరాలు :** మహానంది క్షేత్రంలో మహ శివరాత్రి పర్వదినం సందర్భంగా తరలివచ్చిన భక్తులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా పలువురు వైద్య శిబిరాలు నిర్వహించారు. నంద్యాల ఆర్డీఓ విశ్వనాథ్, ఏఎస్పీ జావలి, ఈఓ శ్రీనివాస్ రెడ్డిలు ఈ వైద్య శిబిరాలను ప్రారంభించా రు. గ్రామీణ వైద్యులు రెడ్‌క్రాస్ సొసైటి ఆధ్వర్యంలో నిర్వ హిస్తున్న వైద్య శిబిరాన్ని ఆర్డీఓ, ఏఎస్పీ, జెసిఐ మిత్ర బృందం వారు నిర్వహిస్తున్న వైద్య శిబిరాన్ని ఈఓ ప్రారంభించారు. అలాగే గాజులపల్లి, తిమ్మాపురం ఆరోగ్య కేంద్రాల పరిధిలో ప్రభు త్వ వైద్య సిబ్బంది భక్తులకు వైద్య సేవలు అందించారు. అత్యవసర వైద్య సేవలను అందు బాటులో ఉంచారు.

**భక్తులకు అన్నదానాలు :** మహానంది పుణ్యక్షేత్రానికి వచ్చిన భక్తులకు పలు కుల సంఘాల వారు అన్నదానం కార్యక్ర మాలు నిర్వహించారు. ఆలయ పరిసర ప్రాంతాల్లో అన్ని కులాలకు చెందిన వారు కులమతాలకు అతీతంగా అన్నదా నాలు నిర్వహించారు. భక్తులకు ఆకలి తీర్చారు.

**మహాద్భుతం లింగోద్భవ దర్శనం :** మహానంది పుణ్యక్షేత్రం లో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని లింగోద్భవ పూజలను వేద పండితులు వేద మంత్రాలతో నిర్వహించారు. ఆదివారం అర్ధరాత్రి సమయంలో బ్రహ్మశ్రీ రవిశంకర్ అవధాని ప్రత్యేక వేద పండితుల వేదమంత్రాల తో అధికారులచే లింగోద్భవ పూజలను అత్యంత వైభవం గా నిర్వహించారు. మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషే కంను అత్యంత వైభవంగా నిర్వహించిన ప్రత్యేక అలంకారా లతో స్వామి వార్లను అలంకరించి భక్తులకు లింగోద్భవ దర్శనం కల్పించారు. తెల్లవారుజామున స్వామి వార్లకు కళ్యాణ మహోత్సవం నిర్వహించారు.

**మయూర-నంది వాహన గ్రామోత్సవం :** మహానంది పుణ్యక్షేత్రంలో స్వామి వార్ల పల్లకి ఉత్సవాలను వైభవంగా నిర్వహించారు. ఆదివారం ఉదయం మయూర వాహనం, రాత్రి నంది వాహన సేవలను అత్యంత వైభవంగా నిర్వహిం చారు. ముందుగా స్వామివార్లను వాహనాలపై కొలువుదీర్చి ప్రత్యేక పుష్పాలంకరణలు చేశారు. ఆలయ ఈఓ శ్రీనివాస్ రెడ్డిచే వేద పండితులు వేదమంత్రాలతో ప్రత్యేక పూజా కార్యక్రమాలునిర్వహించారు. ప్రత్యేక హారతులు ఇచ్చారు. అనంతరం భక్తుల ఓంకార నామ స్మరణలతో ఆలయ మాఢవీధులలో స్వామి వార్ల గ్రామోత్స వాన్ని వైభవంగా నిర్వహించారు. భక్తులు ఈ ఉత్సవాలను ఆసక్తిగా తిలకించారు. ఏఈఓ మధు, అధికారులు పాల్గొన్నారు.

**అవస్థలు పడ్డ భక్తులు :** మహానంది క్షేత్ర పరిధిలో సామాన్లు, సెల్‌ఫోన్లు భద్రపరుచు కౌంటర్ వద్ద భక్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఇరుకు ప్రదేశంలో కౌంటర్ ఉండటంతో డిపాజిట్ చేసే వారు సెల్‌ఫోన్లు తీసుకోవడానికి వచ్చేవారితో భక్తులు ఇబ్బందులు పడ్డారు. భక్తుల రద్దీ అధికంగా ఉండటంతో అమ్మవారి నుంచే భక్తులను బయటికి పంపడంతో శ్రీ కోదండ రామస్వామి వార్ల దర్శనం లేక భక్తులు అధికారులపై విమర్శలు గుప్పిం చారు. సరైన ఏర్పాట్లు చేసి రాముల వారి దర్శనం కల్పించి ఉంటే భక్తులు ఆనంద పడేవారని విమర్శిస్తున్నారు.

**స్వామి వార్లకు టీటీడీ పట్టువస్త్రాలు :** మహానంది పుణ్య క్షేత్రంలో మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా తిరుమల తిరుపతి దేవస్థానం నుంచి పట్టువస్త్రాలు సమర్పించారు. ఆదివారం టీటీడీ అధికారులు తీసుకువచ్చిన పట్టువస్త్రా కు ఈఓ శ్రీనివాస్ రెడ్డి, వేద పండితులు స్వాగతం పలికా రు. అనంతరం వారు స్వామి, అమ్మవార్లకు పట్టువస్త్రాలు సమర్పించారు. తిరుమల అధికారులకు వేద ఆశీర్వచ నాన్ని అందించారు.


క్షేత్ర పరిధిలో ఏఎస్పీ జావలి పర్యవేక్షణ


భక్తులతో కిటకిటలాడుతున్న క్యూలైన్లు


నంది వాహనంపై స్వామి వార్ల గ్రామోత్సవం దృశ్యం


స్వామి వార్లకు పట్టువస్త్రాలు తీసుకొస్తున్న తిరుమల అధికారులు

సూర్య
www.suryaa.com



# ఘనంగా నేషనల్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ 25వ వార్షికోత్సవం

**-క్రమశిక్షణతోనే ఉన్నత శిఖరాలు: డాక్టర్ మహమ్మద్, రఫీ**

**-అలరించిన విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు**




**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్:** విద్యార్థు:ల్లో క్రమశిక్షణ అనేది బాల్య దశ నుంచే ప్రారంభమవుతుందని, అది వారిని ఉన్నత పౌరులుగా తీర్చిదిద్దుతుందని ప్రముఖ ఆర్థోపెడిక్ సర్జన్, ఐఎంఏ జనరల్ సెక్రెటరీ డాక్టర్ మహమ్మద్ రఫీ పేర్కొన్నారు. పట్టణంలోని నబి నగర్‌లో గల నేషనల్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ 25వ వార్షికోత్సవ వేడుకలుఆదివారం ఘనంగా జరిగాయి. ఈకార్యక్రమానికి ఆయన తో పాటు ప్రముఖ సైకాలజిస్ట్ డాక్టర్ ఆరిఫా భాను ముఖ్య అతిథు లుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ రఫీ మాట్లాడుతూ.. పాఠశాల చిన్నదా, పెద్దదా అన్నది ముఖ్యం కాదని, అక్కడ లభించే క్రమశిక్షణ, నాణ్యమైన విద్యే విద్యార్థుల భవిష్యత్తును నిర్ణయిస్తా యని తెలిపారు. "నేను కూడా ఒక చిన్న పాఠశాలలో చదివి, నేడు ఈ స్థాయిలో ఉన్నానంటే దానికి కారణం అప్పట్లో లభించిన క్రమ శిక్షణే" అని ఆయన తన అనుభవాన్ని పంచుకున్నారు. మరో అతిథి డాక్టర్ ఆరిఫా భాను మాట్లాడుతూ.. పిల్లల ఎదుగుదలలో తల్లిదం డ్రుల పాత్ర కీలకమన్నారు. ఈ వేడుకకు పెద్ద ఎత్తున మహిళలు తరలిరావడం పట్ల ఆమె సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్యాలు ఆహుతులను విశేషంగా అలరించాయి. ఈ సందర్భంగా అతిథుల ను పాఠశాలయాజమాన్యంఘనంగా సత్కరించింది. కార్యక్రమంలో స్కూల్ గౌరవ కరస్పాండెంట్ ఖాజా హుస్సేన్, జిల్లా అపుస్మా అధ్యక్షులు బి.సుబ్బారెడ్డి, హుస్సేన్‌బాషా,వివిధ పాఠశాలల కరస్పాండెంట్లు, ఉపాధ్యాయులు , తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# గొల్ల రాజేష్ సేవలు కళాశాలకు గర్వకారణం

**– రామకృష్ణ కళాశాల ప్రిన్సిపల్ సుబ్బయ్య**

**– పాత్రికేయుల సేవలను గుర్తించిన రాజేష్**

**– ఎపియూడబ్ల్యుజే జిల్లా అధ్యక్షులు మధుబాబు**

**నంద్యాల, మేజర్‌న్యూస్ బ్యూరో :** రామకృష్ణ కళాశాలలోవిద్యను అభ్యసించిన వ్యాపారవేత్త గొల్ల రాజేష్ సేవలు కళాశాలకు గర్వకారణమ ని రామకృష్ణ కళాశాల ప్రిన్సిపల్ సుబ్బయ్య అన్నారు. నంద్యాల పట్టణంలోని రామకృష్ణ కళాశాల సమావేశ భవనంలో గొల్ల రాజేష్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పాత్రికేయులకు చైతన్య జ్యోతి ఆర్థిక భరోసా పేరిట 60 మంది విలేకరులకు రూ.3వేల చొప్పున పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమా నికి సుబ్బయ్యతో పాటు ఎపియూడబ్ల్యుజే జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మధుబాబు, ఉస్మాన్‌బాషలు ముఖ్యఅతిథులుగా హాజర య్యారు.ఎపియూడబ్ల్యుజే జిల్లా ఉపాధ్యక్షులు గొల్ల రాజేష్ ట్రస్ట్ నిర్వహకులు నూర్‌బాష అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముందుగా ఉస్మాన్ బాష మాట్లాడుతూ గొల్ల రాజేష్



సేవలను అందిస్తున్న నిర్వహకుడు నూర్ బాషపై చేస్తున్న అసత్య ప్రచారాన్ని తీవ్రంగా ఖండించారు. ఒకరు చేయరు..చేసే వాళ్ల మీద రాళ్లు వేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ రాజేష్ తమ కళాశాలలోనే విద్యను అభ్యసిం చారన్నారు. రాజేష్ ఇప్పటికే ఎన్నో సేవా కార్యక్రమాలను నిర్వహించారని, వాటిలో కొన్నింటికి హాజరయ్యానన్నారు. నంద్యాల వాసిగా నంద్యాల నియోజకవర్గ ప్రజలకు ఆయన చేస్తున్న సేవలు అభినందనీయమన్నా రు. మధుబాబు మాట్లాడుతూ పాత్రికేయుల సేవలను గొల్ల రాజేష్ గుర్తించారన్నారు. పాత్రికేయులతో సేవలను పొందిన అటు రాజకీయ పార్టీలు, ఇటు మరికొన్ని వర్గాలు విస్మరిస్తున్న సమయంలో అడగకపోయిన పాత్రికేయులకు ఆర్థిక భరోసా కల్పించడం శుభపరిణామమన్నారు. మొదటి విడతగా 60 మందికి రూ.3వేల చొప్పున ఆర్థిక సహాయం అందించడం చిన్న విషయం కాదన్నారు. నూర్‌బాష మాట్లాడుతూ ఇప్పటికే రైతులకు, దీర్ఘకాలిక వ్యాధి గ్రస్తులకు, యువతకు ఆర్థిక సహాయం అందచేస్తున్న గొల్ల రాజేష్ తాజాగా పాత్రికేయల పక్షాన నిలబడ్డారన్నారు. ట్రస్టు నుంచి త్వరలోనే ఉచితంగా రైతులకు ఎరువులను అందించే ఆలోచనలో రాజేష్ ఉన్నట్లు వెల్లడించారు. ఎటువంటి ఆదాయం లేకున్నా సేవ చేస్తున్న పాత్రికేయులకు చైతన్య జ్యోతి పథకాన్ని అందించడం ఆయన మంచి మనస్సుకు నిదర్శనమన్నారు. రఫీ, నాగేంద్ర, తదితరులు మాట్లాడారు. కొందరు పాత్రికే యులు మాట్లాడుతూ రాబోయే రోజుల్లో రాజేష్‌కు అండగా నిలవడం బాధ్యతగా తీసు కుందామన్నారు. అనంతరం ఎంపిక చేసిన పాత్రికేయులకు చె క్కులను అందచేశారు.

# శివనామస్మరణతో మారుమ్రోగిన యాగంటి

(మొదటి పేజి తరువాయి)



క్యూలైన్‌లో వేచి ఉన్న భక్తులు

స్వామి వారి దర్శనాన్ని సులభతరం చేసేందుకు అన్ని జాగ్రత్తలను చేపట్టారు. వచ్చిన భక్తులు పెద్ద పుష్కరిణిలో స్నానం ఆచరించి ప్రత్యేక క్యూలైన్ ద్వారా ఉమామహేశ్వరులను దర్శించుకోవడం జరిగింది. ఆలయానికి వచ్చిన భక్తులకు రాష్ట్ర రోడ్ల భవనాల శాఖా మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డి వారి సతీమణి బి.సి ఇందిరమ్మలు ఉచిత లడ్డూ ప్రసాదాన్ని అందజేయడం జరిగింది. బనగానపల్లె సి.ఐ ప్రవీన్ కుమార్ ఆధ్వర్యంలో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లను పూర్తి చేశారు. ఎక్కడా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు సిబ్బంది కట్టుదిట్టంగా వ్యవహరించారు.

**శ్రీ ఉమామహేశ్వరులకు పట్టువస్త్రాలు సమర్పించిన మంత్రి బి.సి దంపతులు :** మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని ఆదివారంనాడు యాగంటి శ్రీ ఉమామహేశ్వరులకు రాష్ట్ర రోడ్ల భవనాల శాఖా మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డి వారి సతీమణి బి.సి ఇందిరమ్మలు స్వామి వారికి తిరుమల తిరుపతి దేవస్థానం తరపున పట్టువస్త్రాలను సమర్పించారు. ఉదయం వారు ఆలయానికి చేరుకోగానే ఆలయ ఛైర్మెన్ బండి మౌళీశ్వర రెడ్డి, ఆలయ ఈ.ఒ పాండురంగారెడ్డి ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు ఆలయ మర్యాదలతో వారికి స్వాగతం పలికారు. శ్రీ ఉమామహేశ్వరులకు పట్టువస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలను నిర్వహించిన అనంతరం వారు పాత్రికేయులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలకు మహాశివరాత్రి శుభాకాంక్షలను తెలిపారు. అందరిమీద ఆ దేవుడి అనుగ్రహం ఉండాలని కోరుకున్నారు. యాగంటి ఉమామహేశ్వరస్వామి ఆలయాన్ని అన్ని మౌళిక వసతులతో అత్యంత సుందరంగా తీర్చిదిద్దుతామని తెలిపారు. యాగంటి ఆలయానికి ఉన్న ప్రధాన సమస్య పార్కింగ్ లేకపోవడంతో చాలా ఇబ్బందికర పరిస్థితులను ఎదుర్కొవలసి వచ్చిందని దాదాపుగా 8 ఎకరాల స్థలాన్ని పార్కింగ్ కోసం సిద్ధం చేస్తున్నట్లు ఆయన తెలిపారు. బ్రహ్మోత్సవాలను దృష్టిలో ఉంచుకొని పార్కింగ్ సమస్య రాకుడదన్న ఉద్దేశంతోనే గత 10రోజుల నుంచి విశ్రమించి పార్కింగ్ స్థలాన్ని సిద్ధం చేశామని శాశ్వతంగా స్వామి వారికి పార్కింగ్ సమస్య లేకుండా దాదాపు 8 ఎకరాల స్థలాన్ని చదునుచేస్తున్నట్లు ఆయన తెలిపారు. అంతేకాక యాగంటి ఉమాహేశ్వరులను దర్శించుకోవడానికి వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని జాగ్రత్తలను చేపట్టడం జరిగిందని ప్రశాంత వాతావరణంలో భక్తులు స్వామి వారిని దర్శించుకొని వెళ్లేలా చర్యలు చేపట్టడం జరిగిందని తెలిపారు.



మంత్రి బి.సికి స్వాగతం పలుకుతున్న ఆలయ సిబ్బంది

# ప్రేమ వైఫల్యంతో రాజస్థానీ యువకుడు ఆత్మహత్య

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్:**

ఆళ్లగడ్డ పట్టణంలోని పుల్లారెడ్డి వీధిలో విషాద చాయలు చోటుచేసుకున్నాయి. ఆళ్లగడ్డలో ఐస్ క్రీమ్ విక్రయిస్తున్న రాజస్థాన్ కు చెందిన సయామి (25) అనే యువకుడు ఆదివారం అనుమానాస్పదంగా ఇంట్లో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ప్రేమ వైఫల్యంతోనే ఉరి వేసుకొని చనిపోయినట్లు కారణమని తెలుస్తుంది. ఆళ్లగడ్డ పట్టణ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నారు.

# స్కూటీని ఢీ కొన్న కారు..ఇద్దరికీ తీవ్ర రక్తగాయాలు



స్వల్పగాయాలతో దస్తగిరి

**వెల్దుర్తి, మేజర్‌న్యూస్ః** మండల కేంద్రమైన వెల్దుర్తి పట్టణ సమీపంలోని డోన్‌రైల్వే గేట్ సమీపంలో 44వ నెంబర్ జాతీయ రహదారిపై ఆదివారం స్కూటీని కారు ఢీకొన్న ఘటనలో ఇద్దరికి తీవ్ర రక్తగాయాలైన సంఘటన చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే మండల పరిధిలోని గోవర్ధనగిరి గ్రామానికి చెందిన ఈశ్వరయ్య, దస్తగిరి స్కూటీపై వెల్దుర్తి పట్టణానికి వస్తుండగా కర్నూలు నుండి డోన్ వైపు వెళ్తున్న కెఏ03ఎంఎన్ 0994 నెంబర్ గల కారు బలంగా ఢీ కొనడంతో ఈశ్వరయ్య తలకు, కాలికి తీవ్ర రక్తగాయాలైయ్యాయి. స్థానికులు ప్రైవేట్ ఆటోలో వెల్దుర్తి సిహెచ్‌సి ఆసుపత్రికి తరలించగా ఇక్కడి వైద్యులు చికిత్సం అందించి మెరుగైన వైద్యం కోసం ఈశ్వరయ్యను కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. స్వల్ప గాయాలతో దస్తగిరి చికిత్స అందించి ఇంటికి పంపించారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామన్నారు.



తలకు తీవ్రగాయాలతో చికిత్స పొందుతున్న ఈశ్వరయ్య

# కలుగొట్లలో ఉరివేసుకొని యువకుడు ఆత్మహత్య



బోయ ఆకుల శేష (24)

**వెల్దుర్తి, మేజర్‌న్యూస్ః** మండల పరిధిలోని కలుగొట్ల గ్రామానికి చెందిన ఆకుల తలారి మద్దమ్మ మనువడు బోయ ఆకుల శేష (24) గ్రామ సమీపంలోని సుంకులమ్మ గుడికి అతి సమీపంలో ఉన్న చింతచెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘ టన శనివారం రాత్రి చోటుచేసుకుంది. వివరాలలోకి వెళితే ఆకుల తలారి మద్దిలేటి, భార్యతో కలిసి శ్రీశైలం దర్శనానికి వెళ్ళారు. భార్య గిరిజ, కుమారుడు మహేంద్రతో కలిసి పుట్టిని ల్లు అయిన చెరుకులపాడు గ్రామంలో ఉండేది. ఇంట్లో ఎవ్వరూ లేని సమయంలో మద్యం సేవించి మద్యం మత్తులో చింతచెట్టు కు ఉరివేసుకొని మృతి చెందినట్లు సమాచారం.

# నేషనల్ హైవే పనులను అకస్మికంగా తనిఖీ చేసిన మంత్రి బి.సి

**బనగానపల్లెమేజర్,న్యూస్ః** నెల్లూరు జిల్లా శింగనపల్లె వద్ద జాతీయ రహదారి 67 అభివృద్ధి పనులను రాష్ట్ర రోడ్ల భవనాల శాఖా మంత్రి బి.సి జనార్థన్ రెడ్డి అకస్మికం గా తనిఖీ చేశారు. కడప జిల్లా బయ్యనపల్లె నెల్లూరు జిల్లా శింగనపల్లె వరకు దాదాపుగా 66 కిలోమీటర్ల మేర జరుగుతున్న నాలుగు లైన్ల జాతీయ రహదారి అభివృద్ధి పనులను తనిఖీ చేసి ప్రజలకు మెరుగైన రహదారుల కల్పన కోసం కూటమి ప్రభుత్వం పని చేస్తుందని నిర్ణీత కాలంలో పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. నాణ్యతా ప్రమాణాల విషయంలో ఎక్కడా రాజీ పడవద్దని ఈ రహదారి పనులను అభివృద్ధి పూర్తి అయితే నెల్లూరు రాయలసీమ మధ్య మరింత అనుసంధానం పెరుగుతుందని తెలిపారు.



రహదారి పనులను పరిశీలిస్తున్న మంత్రి బి.సి


# శివ పంచాక్షరి నామంతో మారుమ్రోగిన కాల్వబుగ్గ

(మొదటి పేజి తరువాయి)

కాల్వ గ్రామం నుంచి స్వామి వారిని పల్లకిలో కాల్వబుగ్గకు వరప్రయాణంగా తీసుకొచ్చారు. స్వామి వారికి ప్రధాన అర్చకులు రుద్రాభిషేకం, పాలాభిషేకం, పంచామృతాభిషేకం నిర్వహించా రు. ఎమ్మెల్యే గౌరు చరితరెడ్డి, గౌరు వెంకటరెడ్డి దంపతులు కుటుంబ సమేతంగా స్వామి వారిని దర్శించుకుని పట్టువస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. టిటిడి బోర్డు మెంబర్ మల్లెల రాజశేఖర్ దంపతులకు, వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ తోళ్ల మంజునాథ్, రాష్ట్ర విద్య వెల్ఫేర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ నాగముణి, నంద్యాల జిల్లా ఉపాధ్యక్షులు గోవిందరెడ్డి, మండల కన్వీనర్ దుగ్గపూటి నాగిరెడ్డి, సింగిల్‌విండో చైర్మన్‌లకు వివిధ గ్రామాలకు చెందిన టిడిపి నాయకులకు ఆలయ మర్యాదల తో ఆలయ ఈఓ, చైర్మన్, అర్చకులు స్వాగతం పలికి తీర్థప్రసాదాలు అందచేశారు. తహశీల్దార్ విద్యాసాగర్, ఎంపిడిఓలు కుటుంబ సమేతంగా స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ప్రధాన అర్చకులు శేష వస్త్రాలతో సత్కరించి తీర్థప్రసాదాలు అందచేశారు. వీరితో పాటు పలువురు జిల్లా అధికారులు వివిధ గ్రామాలకు చెందిన భక్తులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని పూజలు చేశారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా కర్నూలు రూరల్ సిఐ చంద్రబాబునాయుడు ఆధ్వ ర్యంలో ఎస్ఐ సునీల్ కుమార్, ఉలిందకొండ ఎస్ఐ ధనుంజయుడు వారి సిబ్బందితో కలిసి బందోబస్తు ఏర్పాటు చేశారు.



ఉత్సవమూర్తులను పల్లకిలో ఊరేగింపుగా తీసుకొస్తున్న దృశ్యం



స్వామి అమ్మవార్లకు పట్టువస్త్రాలు సమర్పిస్తున్న ఎమ్మెల్యే దంపతులు

సూర్య
www.suryaa.com
సోమవారం | 16 ఫిబ్రవరి 2026

# శివనామస్మరణతో మారు మ్రోగిన దుర్గా భోగేశ్వర స్వామి ఆలయం



**గడివేముల మేజర్ న్యూస్ :** దక్షిణ కాశీగా పేరొందిన శ్రీ దుర్గా భోగేశ్వర స్వామి దేవస్థానం ఆదివారం మహాశివరాత్రి సందర్భంగా శివనామ స్మరణతో మారు మ్రోగింది. జిల్లా నలువైపుల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పంచామృత కోనేరుల లో పుణ్యస్నానాలు ఆచరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు శ్యామ్ సుందర్ శర్మ, అర్చకులు గిరిధర్ శర్మ లు స్వామివారికి ప్రత్యేక అభిషేకం కుంకుమార్చన నిర్వహించారు. ఆలయానికి నంద్యాల జిల్లా జడ్జి దంపతులు రామకృష్ణారెడ్డి దంపతులు, మాజీ ఎంపీపీ వంగాల శ్రీనివాస్ రెడ్డి లు దర్శించుకున్నారు. ఆలయ అధికారి చంద్రశేఖర్ రెడ్డి, ఆలయ చైర్మన్ కంది శ్రీనివాసులు వారికి పూలమాలలతో దుష్యాలతో సత్కరించి ఆలయ మెమొంటో ను అందజేశారు. ఆలయ ప్రవేశం నంది వాహన, పుణ్య వచనం, ధ్వజారోహణ కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులకు అసౌకర్యాలు కలగకుండా ఆలయ అధికారులు తగిన ఏర్పాట్లను చేశారు. వచ్చిన భక్తాదుల కు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా గడివేముల ఎస్సై సీసీ నాగార్జున రెడ్డి తన సిబ్బందితో గట్టి బందోబస్తు చర్యలను ఏర్పాటు చేశారు. అలాగే వచ్చిన భక్తాదుల కొరకు కాశిరెడ్డి నాయన ఆశ్రమం ఆర్యవైశ్య ఆశ్రమం వీర శైవ రెడ్డి ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. జాగరణ సందర్భంగా ఆలయంలో సంస్కృత కార్యక్రమాలు నిర్వహించారని ఆలయ అధికారి తెలిపారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తల సభ్యులు ఆలయ సిబ్బంది అర్చకులు భక్తులు పాల్గొన్నారు.

# హెచ్. కైరవాడిలో కన్నుల పండువగా ప్రభోత్సవం

**-భక్తులను ఆకట్టుకున్న శివస్వాముల పాటలు**

**గోనెగండ్ల,మేజర్ న్యూస్:** మండల పరిధిలోని హెచ్ కైరవాడి గ్రామంలో శివరాత్రి పర్వది నాన్ని పురస్కరించుకోని ఆదివారం సాయంత్రం గ్రామంలోని భక్తులు పార్వతి, పరమేశ్వర ప్రభోత్సవంను భక్తి శ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు. దేవాలయంను విద్యుత్ దీపాలతో అందంగా అలంకరించారు. ఈ ప్రభోత్సవం గ్రామంలోని ఈశ్వరదేవాలయం నుంచి పురవీదుల గుండా సాగింది. ప్రజోత్సం ఆధ్యంతం శివనామస్మరణతో మారుమోగిపోయింది. హరహర మాహాదేవాశంభోశంకరఅంటు మహిళలు, యువకులు, వృద్దులు, భక్తులు, శివస్వాములు నినాదాలు చేశారు. ఈ ప్రభోత్సవం కార్యక్రమంకు హెచ్ కైరవాడి గ్రామస్థులే కాక కులుమాల, అలువాల, పెద్దనేలటూరు, చిన్ననేలటూరు, పుట్టపాశం, వేముగోడు గ్రామాలకు చెందిన భక్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు. స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. అంతకు ముందు శివ పార్వతుల కళ్యాణం నిర్వహించారు. కుంకుమ అర్చన, ఆకుహజ మహామంగళహారతి చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, భక్తులు పాల్గొన్నారు.





ప్రభోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం

# ఈతరం యువత ప్రధాని మోడీని ఆదర్శంగా తీసుకోవాలి

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్ :** యువత, క్రీడాకారులు ప్రధాని నరేంద్రమోడీని ఆదర్శంగా తీసుకుని ఉన్నత స్థాయికి చేరుకోవాలని రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ అన్నారు. అమరావతి పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన 3వ రాష్ట్ర స్థాయి పవర్ లిఫ్టింగ్ చాంపియన్‌షిప్ పోటీల ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టీజీ వెంకటేష్ హాజరయ్యారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ప్రధాని మోడీ ఒక సాధారణ చాయ్ వాలాగా జీవితాన్ని ప్రారంభించి ప్రపంచాన్ని శాసించే స్థాయికి ఎదిగారన్నారు. ఈతరం యువతకు ప్రధాని మోడీ జీవితం మార్గదర్శనంగా అభివర్ణించారు. దశాబ్దాలుగా నగరంలో క్రీడల అభివృద్ధికి తనవంతు సహకారం అందిస్తున్నానని తెలిపారు. తాను 20ఏళ్ల పాటు బ్యాడ్మింటన్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులుగా, మరో 20ఏళ్ల పాటు బ్యాడ్మింటన్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులుగా వ్యవహరించినట్లు చెప్పారు. ఆ సమయంలో తాను జాతీయ, అంతర్జాతీయ స్థాయి పోటీలను విజయవంతంగా నిర్వహించామని తెలిపారు. నగరంలో పవర్ లిఫ్టింగ్ క్రీడ అభివృద్ధికి సంబంధించి తనవంతు సహకారం నిరంతరం ఉంటుందన్నారు. నగరంలోని స్పోర్ట్స్ అథారిటీ మైదానాన్ని అన్యాక్రాంతం కాకుండా దశాబ్దాల క్రితమే తాను ప్రహారీ గోడ నిర్మాణం చేపట్టి ఈ స్థలాన్ని కాపాడడంతో పాటు స్టేడియంలో సమగ్రంగా అభివృద్ధి చేశామని తెలిపారు. రాష్ట్రంలో వివిధ ప్రాంతాల నుండి క్రీడాకారులు వచ్చారని వారందరూ ఒకరితో ఒకరు పరిచయాలు పెంచుకుని స్నేహపూర్వక వాతావరణంలో ముందుకు సాగాలన్నారు. అనంతరం పోటీల్లో విజేతలుగా నిలిచిన క్రీడాకారులకు ఆయన బహుమతులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి దినేష్, జిల్లా అధ్యక్షుడు మనోజ్ కుమార్, ఉపాధ్యక్షుడు షణ్ముఖ, కార్యదర్శి లోకేష్, ఆర్గనైజింగ్ కార్యదర్శి వేణుగోపాల్, అంతర్జాతీయ పవర్ లిఫ్టింగ్ క్రీడాకారిణి రేష్మబేగం, అసోసియేషన్ సలహాదారుడు కుమార్, రవి తదితరులు పాల్గొన్నారు.

# చేనేతల సంక్షేమాన్ని నిధుల కేటాయించడం హర్షణీయం

**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్:** కూటమి ప్రభుత్వం చేనేత కార్మికుల సంక్షేమానికి దృష్టిలో పెట్టుకొని బడ్జెట్‌లో నిధులు కేటాయించడం ఎంతో సంతోషకరమని రాష్ట్ర కుర్ని కార్పొరేషన్ చైర్మన్ కామర్తి మిన్నప్ప, పట్టణ అధ్యక్షుడు మాచాని మహేష్ లు పేర్కొన్నారు. ఆదివారం వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం విశాఖపట్నంలో యూనిట్ మాల్ నిర్మాణానికి రూ. 86 కోట్లు, థ్రిఫ్ట్ పండ్ కు రూ. 5 కోట్లు కేటాయించడం ద్వారా 5,386 మంది చేనేత కార్మికులకు ప్రత్యక్ష లాభం చేకూరుతుందన్నారు. హ్యాండ్లూమ్ టెక్నాలజీ వెంకటగిరిలో ఏర్పాటు చేయడానికి రూ. 1.26 కోట్లు కేటాయించడం ఎంతో అభినందనీయం. ముడి సరుకు కొనుగోలు కింద 6,265 మంది చేనేతలకు రూ. 20 లక్షలు మంజూరు చేయడం, చేనేతల అభివృద్ధికి రూ. 115.53 కోట్లు ప్రతిపాదించడం ద్వారా కూటమి ప్రభుత్వం చేనేతల పట్ల తన అంకితభావాన్ని చాటుకుందన్నారు. ఉచిత విద్యుత్ పథకం ద్వారా చేనేత మగ్గాలకు 200 యూనిట్లు, మరమగ్గాలకు 500 యూనిట్ల ఉచిత కరెంటుకు 150 కోట్ల రూపాయలను బడ్జెట్ లో కేటాయించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి దామ నరసింహులు, టౌన్ బ్యాంకు వైస్ చైర్మన్ బండ నరసప్పలు పాల్గొన్నారు.



# శాలివాహన సంఘం ఆధ్వర్యంలో ఉచిత అన్నదాన కార్యక్రమం

**కొత్తపల్లి, మేజర్‌న్యూస్ :** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని కొలనుభారతి క్షేత్రంలో శాలివాహనుల కుమ్మరుల అన్నదాన సత్రం ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయానికి సమీపంలో కొలనుభారతి శాలివాహనుల అన్నదాన కార్యక్రమం నిర్వహించడంతో ఉదయం భక్తులకు అన్నదానం, ఉచిత అల్పాహారం, రాత్రి వేళల్లో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. సోమవారం కూడా ఈ అన్నదాన కార్యక్రమం ఉంటుందని సంఘం సభ్యులు తెలిపారు. మహాశివరాత్రికి క్షేత్రంలో రెండురోజుల పాటు ఉచిత అన్నదానం నిర్వహిస్తున్నట్లు కమిటి సభ్యులు తెలిపారు. 15 ఏళ్ళ నుంచి ఈ సంఘం ఆధ్వర్యంలో క్షేత్రానికి వచ్చే భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. జిల్లా నలుమూలల నుంచి భక్తులు తరలి వచ్చి ఈ అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

# శ్రీమారెమ్మవ్వకు రూ2.50లక్షలతో వెండి ముఖకవచం బహుకరణ



**పెద్దకడుబూరు మేజర్ న్యూస్ :** పెద్దకడబూరు మండల కేంద్రంలో వెలసినశ్రీ శ్రీ మారెమ్మవ్వ దేవత విగ్రహానికి రూ2.50లక్షలతో తయారు చేయింన వెండి ముఖకవచంను ఆదివారం భక్తులు ఆలయ పూజారి శ్రీనివాసులకు అందజేశారు. ముందుగా భక్తాదులు స్థానిక సీతా రామాంజినేయదేవాలయంనుండి మారెమ్మవ్వ వెండి ముఖకవచమును మహిళలు కళసాలతోను మేళాతాళలతోను డప్పులు డ్రమ్ముసులతో గ్రామంలో ఊరేగింపుగా తీసుకెళ్లి స్థానిక మారెమ్మవ్వ దేవాలయం వరకు చేరుకొని అక్కడ మారెమ్మవ్వ కు ప్రత్యేక పూజలు నిర్వహిఒచి అనంతరం అవ్వముఖానికివెండి కవచం తొడిగించినట్లు ఆలయ పూజారి శ్రీనివాసులు. చెప్పారు. కార్య క్రమంలో పూజారి నరసింహులు. కురువ సోద రులు పాల్గొన్నారు.

**దేవత విగ్రహాలకు నూతన పట్టు వస్త్రాలు సమర్పణ :** శ్రీ విశ్వ వాసు నామ సంవత్సరం మాఘ మాసంత్రయోదశి ఆదివారము మహాశివరాత్రినిపురస్కరించుకొని పెద్దకడుబూరు మండల కేంద్రంలో వెలసిన శ్రీ శ్రీ శ్రీ పెద్ద లక్ష్మమ్మవ్వ.చిన్నలక్ష్మమ్మవ్వ దేవతవిగ్రహాలకు ఆదివారం పెద్దకడబూరు గ్రామానికి చెందిన వాల్మీకి సోదరులు నూతన పట్టువస్త్రములు తోపాటు ఒడిబియ్యము. ఆలయ పూజారి విశ్వబ్రా హ్మణ నరసింహాచారికి అందజేశారు. భక్తాదులు తెచ్చిన పట్టుశారీలు అమ్మవారులకు అలంకరించి ఒడిబియ్యం సమర్పించి ధూప దీప నైవేద్యములతో అమ్మవారులను ఆలయ అర్చకులు ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు. వచ్చిన భక్తాదులకు తీర్థ ప్రసాదములు సమర్పించడం జరిగిందని ఆలయ పూజారి నరసింహచారి తెలిపారు.

# వైభవంగా దేవమ్మదేవి రథోత్సవం

**-శివనామస్మరణతో మహా శివరాత్రి పండుగ.. -దేవాలయాలలో భక్తుల సందడి**

**హొళగుంద, మేజర్ న్యూస్:** మహాశివరాత్రి పండుగను పరిష్కరించుకుని స్థానిక దేవమ్మ దేవి రథోత్సవం ఆదివారం సాయంత్రం వైభవం జరిగింది.దేవత మూర్తికి ప్రత్యేక పూజలు నిర్వహించి సాయంత్రం ఆశేష భక్తజనుల మధ్య దేవాలయం నుండి బస్టాండ్ వరకు రథోత్సవాన్ని తప్పట్ల మేళాతాళాలతో బాణాలను కాల్చుతూ భక్తులు నిర్వహించారు. కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అదేవిధంగా మహాశివరాత్రి పండుగను పురస్కరించుకుని దేవరగట్టు మాళమల్లేశ్వరస్వామి, స్థానిక సిద్దేశ్వర స్వామి,వీరభద్రేశ్వర స్వామి,భోగేశ్వరాలయంలో, బసవేశ్వరస్వామి,నీలకఠేశ్వరస్వామి, దక్షిణామూర్తి స్వామి దేవాలయాలల్లో భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు.స్వామి వార్లకు ప్రత్యేకంగా పూజలు నిర్వహించి దైవదర్శనం చేసుకున్నారు. దేవాలయాల్లో భక్తుల సందడి నెలకొంది. భక్తులు ఉపవాస దీక్షలు జాగరణ భజనలాంటి కార్యక్రమాలను నిర్వహించారు. రథోత్సవంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

# వైభవంగా మహాశివరాత్రి వేడుకలు





**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్ :** మహాశివరాత్రి వేడుకలు ఆదివారం భక్తులు వైభవంగా జరుపుకున్నారు. దక్షిణ కాశిగా పేరుగాంచిన గురజాల శ్రీ రామలింగేశ్వరుడి క్షేత్రంలో శివరాత్రి వేడుకలు ఘనంగా జరిగాయి. క్షేత్రంలో శివనామస్మరణతో మార్మోగింది. శివరాత్రి సందర్భంగా పలువురు ప్రముఖులు గురుజాల క్షేత్రంలో విచ్చేశారు. టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు భాస్కర్ల చంద్రశేఖర్ దంపతులు గురజాలలో అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభోత్సవం చేశారు. అలాగే ఎమ్మిగనూరు పట్టణంలోని తేరు బజార్లో శ్రీ మార్కండేయ స్వామి దేవాలయంలో వారు అభిషేకం చేశారు. ఆలయ కమిటీ సభ్యులు వారికి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డు చైర్మన్ మల్లయ్య, టిడిపి నాయకులు ధర్మపురం గోపాల్, నాగలదిన్నె సుధీర్, నవీన్ కుమార్ పాల్గొన్నారు.

# యాగంటిలో పలుస్టాళ్లను ప్రారంభించిన మంత్రి బి.సి

**బనగానపల్లెరూరల్‌మేజర్,న్యూస్ః** యాగంటి శ్రీ ఉమామహేశ్వరస్వామి దేవస్థానం నందు మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా రాష్ట్ర రోడ్లు భవనాల శాఖా మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డి వారి సతీమణి బి.సి ఇందిరమ్మలు పలు స్టాళ్లను ప్రారంభించారు. అందులో భాగంగా ఉచిత మజ్జిగ పంపిణీ స్టాల్‌ను ప్రారంభించి వచ్చిన భక్తులకు మజ్జిగను పంపిణీ చేశారు. అనంతరం జయజ్యోతి ఆధ్వర్యంలో నిమ్మరసం పంపిణీ కేంద్రాన్ని వారు ప్రారంభించడం జరిగింది. దీంతోపాటు టంగుటూరు ప్రాథమిక వైద్యశాల తరపున ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంపును ప్రారంభించారు. వాటితోపాటు ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంపును ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ అద్యక్షులు టంగుటూరి శ్రీనివాసులు, మల్లారెడ్డి, రామకృష్ణయ్య, బండి వెంకటేశ్వర్లు, జోలాపురం తిరుమలేష్, హరికృష్ణ బత్తుల భాస్కర్ రెడ్డి, టీచర్ నాగరాజు,ప్రతాప్, పాల్గొన్నారు.





మజ్జిగ పంపిణీ కేంద్రాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం , మెడికల్ క్యాంపును ప్రారంభించిన దృశ్యం

# శివ శంకరా...

# శంభో హరహర!

◆ దక్షణ రామేశ్వరం గురజాలకు పోటెత్తిన భక్తులు

◆ రెండు గంటలు పట్టిన స్వామివారి దర్శనం.. భక్తుల దర్శనార్థం అభిషేకాలు నిలిపివేత

◆ లింగోద్భావ సమయంలో శివపార్వతుల కల్యాణం



శ్రీ రామలింగేశ్వర ఆలయంలో పూజలు చేస్తున్న టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు

**నందవరం, మేజర్‌న్యూస్ :**

శివ శివ శంకరా.. శంభో హర హర.. అంటూ భక్తుల స్వరం కలుపగా .. తుంగభద్ర నది సెలయేటి సవ్వడులు గల్ గల్ మంటూ ఓం నమః శివాయనామస్మరణలో తరించిన తరంగాలతో నదీమా తల్లి పరమశించి పోయింది.. దక్షిణ కాశీగా రామేశ్వరం ఆలయానికి ఉన్న చరిత్ర కలిగిన గురజాల శ్రీ రామలింగేశ్వర ఆలయానికి మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని భక్తజనం పోటెత్తారు.. గతంలో ఎన్నడూ లేని విదంగా శ్రీ రామలింగేశ్వర స్వామిని దర్శించుకునేందుకు 2 గంటలు క్యూలైన్‌లలో భక్తులు వేచి ఉండటం ఈ ఏడాదే తొలిసారి.. లక్షకు పైగా భక్తులు ఆలయం చేరుకున్న నేపద్యంలో అందరికి దర్శనం అందించాలని ఆలయంలో శ్రీ రాముడు ప్రతిష్టించిన ఇసుక ( సైకత ) లింగానికి అభిషేకాలను నిలిపివేసే పరిస్థితులు నెలకున్నాయి.. పచ్చటి పొలాలు.. తుంగభద్రమ్మ సోయగాలు.. భక్తుల నోట శివనామస్మరణతో గురజాల పులకించి పోయింది.. ఆలయంలో పూజారులు హంపిస్వామి శ్రీ రామలింగేశ్వర స్వామికి విశిష్ట పూజలు నిర్వహించారు. ద్వజారోహనతో ఆరంభం అయిన మహా శివరాత్రి ఉత్సవాల్లో బాగంగా రుద్రాభిషేకం, మహా మంగళహారతి, పూజా కార్యక్రమాలు వైభవంగా నిర్వహించారు. ఆదివారం ఆలయంలో లింగోద్భావ సమయంలో శ్రీ పార్వతీ పరమేశ్వరుల కళ్యాణమహోత్సవం భక్తుల మద్య కనుల పండుగగా నిర్వహించారు. శ్రీ పర్వతవర్ధినీ అమ్మవారికి కుంకుమార్చన కార్యక్ర మం చేపట్టారు. అనంతరం ఉత్సవ మూర్తులను గ్రామ వీదుల్లో భక్తుల దర్శనం కొరకు ప్రభోత్సవం నిర్వహించారు. ఉపవాస దీక్షలు, జాగారణతో భక్తులు శివభక్తిని చాటుకున్నారు.

**భక్తుల ఇబ్బందులపై ..**
**పోలీస్‌ల ముందుచూపు చర్యలు**

మహా శివరాత్రి పర్వదినం ఆదివారం నందవరం మండలం గురజాల గ్రామంలో వెలసిన శ్రీ రామలింగేశ్వర ఆలయానికి భక్తులు తండోప తండాలుగా తరలి వచ్చారు.. భక్తులు ఇబ్బందులు పడకూడదని డిఎస్‌పి బార్గవి ఆదేశాల మేరకు సిఐలు చిరంజీవి, రామాంజినేయులు, ఎస్ఐ తిమ్మారెడ్డి ఆలయంలో కట్టుదిట్టం అయిన చర్యలు తీసుకున్నారు.. క్యూలైన్లు పర్యవేక్షిస్తూ ఆలయంలో కొలవైన పంచలింగాల దర్శనం కలిగేలా చర్యలు తీసుకున్నారు. మద్యాన్నం వరకు నడిచిన అభిషేకాలను భక్తుల దర్శనార్థం సాయంత్రం వరకు నిలిపివేసారు. క్యూలైన్లులో ఉన్న భక్తుల కు దర్శనం తొందరగా అయ్యే వెసులుబాటు కలిగింది. ఇక వాహనా లను ఊరు బయట పొలాల్లో పార్కింగ్ చేయించడంతో అల యం దగ్గర క్యూలైన్లులో భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగలేదనే చెప్పవచ్చు. ఈఓ రాంప్రసాద్ పర్యవేక్షణలో ఉత్సవాలు నిర్వహించారు.

## స్వాముల వారిని దర్శించుకున్న నేతలు..

మహా శివరాత్రి పర్వదినాన గురజాల శ్రీ రామలింగేశ్వర ఆలయాన్ని రాజకీయ నేతలు దర్శించుకున్నారు. దర్శించుకున్న వారిలో టిడిపి జిల్లా ఉపాద్యక్షులు బాస్కర్ల చంద్రశేఖర్, మార్కెట్ యార్డు చైర్మన్ కురువ మల్లయ్య, డైరెక్టర్ కరణం సుదీర్, పిఎసిఎస్ చైర్మన్ దర్మపురం గోపాల్, బుట్టా ఫౌండేషన్ అధినేత బుట్టా శివనీలకంఠ, నందవరం మండల వైకాపా అధ్యక్షులు శివారెడ్డిగౌడు, మున్సిపల్ వైస్ చైర్మన్ నజీర్ అహమ్మద్, ముగతి విరుపాక్షిరెడ్డి, కొమ్ము రాజశేఖర్, గురజాల సర్పంచ్ వీరస్వామి, బసిరెడ్డి, తదితరులు ఉన్నారు.



స్వామివారి దర్శనానికి తరలివచ్చిన భక్తులు



సైకత లింగానికి పూజలు చేస్తున్న బుట్టా

## మారుమోగిన పంచాక్షరి మంత్రం

**కర్నూలు, మేజర్‌న్యూస్ ప్రతినిధి :** ఓం నమశివాయ అనే పంచాక్షరి మంత్రంతో ఆధ్యాత్మిక పరవశంలో కర్నూలు జిల్లా మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా మునిగి తేలింది. ఆదివారం గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణ ప్రాంతాల్లో ఉన్న శివాలయాలు కిక్కిరిసిపోయాయి. నగరంలోని నగరేశ్వర స్వామి ఆలయం, జగన్నాథ గట్టుపై వెలసిన రూపాల లింగేశ్వర స్వామి ఆలయాలతో పాటు జిల్లావ్యాప్తంగా చిన్న చిన్న ఆలయాలు తెల్లవారుజామునే పార్వతీ, పరమేశ్వరులను అలంకరించారు. గ్రామీణ ప్రాంతాల్లోని భక్తులు స్థానిక శివాలయాల్లో రుద్రాభిషేకాలు, బిల్వార్చనలతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. నల్లమల్ల అడవుల్లోనూ గుండ్ల బ్రహ్మేశ్వర స్వామి వంటి మారుమూల ఆలయాలకు కూడా పెద్ద ఎత్తున భక్తులు తరలివెళ్లారు. ఆయా దేవాలయాల్లో ఎలాంటి సంఘటనలు జరుగకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు. విచ్చేసిన భక్తులకు తీర్థప్రసాదాలు అందచేశారు.



పూజలందుకుంటున్న శివ పార్వతులు



శివపార్వతులను దర్శించుకునేందుకు బారులు తీరిన భక్తులు

## బ్రహ్మగుండే శ్వరా..కాస్తా చూడయ్యు..!!

◆ బ్రహ్మగుండేశ్వరాలయంలో భక్తుల అవస్థలు

**వెల్దుర్తి మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన వెల్తి పట్టణ సమీపంలోనీ శ్రీ కామేశ్వరి దేవి సహిత బ్రహ్మగుండం క్షేత్రంలో మహాశివరాత్రి సందర్భంగా భక్తుల అవస్థలు వర్ణనాతీర్థం. కోనేరు సమీపంలో వెలగని వీధిలైట్లు అపరిశుభ్రంగా మహిళా మరుగుదొడ్లు ,పవిత్ర పుణ్యస్నానాలు ఆచరించే కోనేరు వద్ద కనీస సౌకర్యాలు లేక భక్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో ఈ ప్రాంతమంతా చీకటిమయంగా ఉండడంతో భక్తులు భయం భయంగా గడపాల్సిన పరిస్థితి ఏర్పడింది. కోనేరు సమీపంలో సరైన వీధి లైట్లు లేకపోవడంతో రాత్రి పూట స్నానాలు చేసే భక్తులు, ముఖ్యంగా వృద్ధులు, పిల్లలు ఇబ్బంది పడుతున్నారు. చీకటిలో మెట్లు సరిగా కనిపించక జారిపడే ప్రమాదం ఉందని భక్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారుల నిర్లక్ష్యం వల్ల ఇంతటి ప్రసిద్ధి గాంచిన మహా పుణ్య క్షేత్రం వెలుగులకు దూరంగా ఉండటంపై సర్వత్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. మహిళా మరుగుదొడ్ల దుస్థితి ,మరోవైపు మహిళా భక్తుల కోసం ఏర్పాటు చేసిన మరుగుదొడ్ల నిర్వహణ అట్టడుగున ఉంది. అవి అత్యంత అపరిశుభ్రంగా ఉండటంతో మహిళలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కనీసం నీటి సౌకర్యం, శుభ్రత లేకపోవడంతో ఆ ప్రాంతమంతా దుర్వాసన వెదజల్లుతోంది. మహిళా భక్తుల గోడు వినేవారే ం కరువయ్యారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. భక్తుల ఆగ్రహ వ్యక్తం చేస్తున్నారు.సుదూరప్రాంతాల నుండి ఇక్కడికి వచ్చే భక్తులకు కనీస సౌకర్యాలు కల్పించడంలో అధికారులు విఫలమయ్యారు. తక్షణమే వీధి లైట్లు ఏర్పాటు చేసి, మరుగుదొడ్లను శుభ్రం చేయించాలి. భక్తుల భద్రత మరియు ఆరోగ్య దృష్ట్యా సంబంధిత అధికారులు స్పందించాలి.

## పంచాక్షరి మంత్రం..భక్తి పారవశ్యం



పుణ్యస్నానాలు ఆచరిస్తున్న భక్తులు

**శ్రీశైలం,మేజర్ న్యూస్:** ఓం నమఃశివాయ అంటూ భక్తులు శివ నామ స్మరణ చేశారు. ప్రముఖ శైవలయాల్లో శివ భజనలు నిర్వ హించా రు. ఉమ్మడి కర్నూలు జిల్లాలో ఆదివారం మహా శివరాత్రి వేడుకలు భక్తిశ్రద్ధలతో జరిగాయి. శ్రీశైలం,మహానంది,యాగంటి, కాల్వబుగ్గ, సంగమేశ్వరం,భోగేశ్వ రం,జగన్నాథగట్టు రూపాల సంగమేశ్వ రాలయాలను వేల మంది భక్తులు సందర్శించుకు న్నారు.పండుగ సందర్భం గా ఉపవాసం ఉండి జాగారం చేశారు. పరమ శివునికి పం చామృతాభిషేకాలు చేశారు. రుద్రాభిషేకాలు,రుద్ర హోమాలు నిర్వహించారు. లింగాష్టకాన్ని, శివ పంచాక్షరి మంత్రాన్ని జపించారు. లింగోద్భవ ఘట్టం,శివపార్వతుల కల్యానోత్సవాలను, గ్రామోత్సవాలను వీక్షించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా దేవదాయశాఖ అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.



పంచాక్షరి మంత్రం జపిస్తున్న శివస్వాములు

# నిరుద్యోగులను మరోసారి మోసం చేసిన ప్రభుత్వం



మాట్లాడుతున్న డివైఎఫ్ఐ నాయకులు

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్ :** కూటమి ప్రభుత్వం నిరుద్యోగులను మరోసారి మోసం చేసిందని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రాఘవేంద్ర, అబ్దుల్లా, ఉపాధ్యక్షులు హుస్సేన్ బాషలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం డివైఎఫ్ఐ జిల్లా కార్యాలయంలో వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారం కోసం నిరుద్యోగులకు అనేక హామీలు ఇచ్చిందన్నారు. ప్రధానమైన ఆరు హామీల్లో ఒకటైన నిరుద్యోగ భృతి అని తెలియజేశారు. నిరుద్యోగ బృతి ఇస్తామని హామీ ఇచ్చి ఓట్లు వేయించుకుని అధికారంలోకి వచ్చిందని, అయితే ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రవేశపెట్టిన రెండు బడ్జెట్‌లలో నిరుద్యోగ బృతి కోసం, ఉద్యోగ అవకాశాల కోసం ఎలాంటి నిధులు కేటాయించలేదంటే నిరుద్యోగులను మోసం చేయడం తప్ప మరొకటి కాదన్నారు. జిల్లాలో ఉన్న ప్రజా ప్రతినిధులు మంత్రులు నిద్రమ త్తు వదిలి జిల్లాలో పరిశ్రమల ఏర్పాటు కోసం నిధులు రాబట్టాలని, లేనిపక్షంలో ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు.

# విద్యారంగానికి బడ్జెట్‌లో తీవ్ర అన్యాయం


ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రంగప్ప

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం కర్నూలు విద్యారంగానికి బడ్జెట్‌లో తీవ్ర అన్యాయం చేసిందని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రంగప్ప మండిపడ్డారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ 2026-27వార్షిక బడ్జెట్‌ను ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ప్రవేశపె ట్టినప్పటికీ జిల్లాలో పాఠశాల విద్యార్థుల వలసల నివారణ కోసం సంక్షేమ హాస్టళ్లు, గురుకులాలు, ఆదర్శ పాఠశాలలను విస్తరించేందుకు ప్రత్యేక నిధులు కేటాయించకపోవడం దురదృష్టకరమన్నారు. విద్యార్థుల భవిష్యత్తును కాపాడే దిశగా ప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యవహరించలేదని ఆయన పేర్కొన్నారు. జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పార్టీ భేదాలు పక్కనబెట్టి శాసనసభ, శాసనమండలిలో ఈ అంశంపై గట్టిగా చర్చించి ముఖ్య మంత్రిపై ఒత్తిడి తీసుకొచ్చి జిల్లాకు తగిన నిధులు వచ్చేలా చూడాలని కోరారు. ప్రభుత్వం వెంటనే స్పందించకపోతే విద్యార్థి ఉద్యమాలను తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.

# హోరాహోరీగా బండలాగుడు పోటీలు


బండను లాగుతున్న వృషభరాజులు

**డోన్‌రూరల్, మేజర్‌న్యూస్:** డోన్ మండలంలోని దేవర బండ గ్రామంలో మహాశివరాత్రి సందర్భం గా దేవరబండ తిమ్మగురు డు స్వామిల శివైక్యం పొందిన రామాంజినే యులు తాత జ్ఞాపకార్థం ఆదివారం నిర్వహించిన రాష్ట్రస్థాయి నాలుగు పళ్ల విభాగం ఎద్దుల బండలాగుడు పోటీలు హోరాహోరీగా జరిగాయి. ఈ పోటీలను రామాంజినేయులు తాత కుమార్తె బి.వరలక్ష్మి, దుగ్గిరెడ్డి మధుసూదన్‌రెడ్డి, మాజీ ఎంపిటిసి వెంకటనారాయణ, గ్రామ పెద్దలు ప్రారంభించారు. మొత్తం 16 జతల ఎద్దులు పోటీలో పాల్గొన్నాయి. 1వ బహుమతి రూ.40వేలు గ్రామ సర్పంచ్ డి.పద్మావత మ్మ, డి.మధుసూదన్‌రెడ్డి, ఎంపిటిసి డి.మహేశ్వరమ్మ, డి.సర్వోత్తమరెడ్డి దంపతులు అందజే యగా, 2వ బహుమతి రూ.30వేలు దేవరబండ గౌడ్స్ సంఘం, 3వ బహుమతి రూ.20 వేలు వడ్డె రాజులు, 4వ బహుమతి రూ.10వేలు తుపాకుల లక్ష్మినారాయణ రెడ్డి, 5వ బహుమతి రూ.5వేలు బోయకృష్ణ, 6వ బహుమతి రూ.3వేలు జి.శంకర్ అందజేశారు.

# తాగునీటి సమస్యకు పరిష్కారం


బోర్‌కు మరమ్మతు చేయించిన సర్పంచ్ బంగారు జయచంద్ర

**డోన్‌రూరల్, మేజర్‌న్యూస్:** రాబోయే వేసవికాలం దృష్ట్యా గ్రామంలో త్రాగునీటి కష్టాలు తలెత్తకుండా చర్య లు చేపడుతున్నట్లు ఎద్దుపెంట సర్పంచ్ బంగారు జయచంద్ర తెలిపారు. ఆది వారం ఎద్దుపెంట పంచాయితీ మజారా గ్రామం తాడూరు గ్రామంలో ఉన్న మం చినీటి బోర్‌కు మోటర్ మరమ్మతు కు గురికావడంతో కొత్తమో టర్‌ను స ర్పం చ్ బంగారు జయచంద్ర ఏర్పాటు చేశా రు. ముందస్తుగా చర్యలు చేపట్టడం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

# భక్తులకు అన్నదానం ఏర్పాటు

వెల్దుర్తిరూరల్, మేజర్‌న్యూస్: శ్రీకామేశ్వరిదేవి సహిత బ్రహ్మగుండం పుణ్యక్షేత్రం నందు మహాశివరాత్రి జాగరణ సందర్భంగా ఈనెల 15వ తేది నుండి 17వ తేది వరకు మూడు రోజుల పాటు ఆర్యవైశ్య అన్నదాన సత్రం అధ్యక్షులు కీశే. తిరివీధి మదుసూదన్‌శెట్టి కుమారుడు తీరివీధి అమర్‌నాథ్‌శెట్టి ఆధ్వర్యంలో భక్తులకు ఉచితంగా టిఫిన్, మధ్యాహ్నం అన్నదానం ఏర్పాటు చేసినట్లు ఆదివాకం ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. రేకులషెడ్డు, విద్యుత్ సౌకర్యం, ఫ్యాన్లతో ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ప్రతి సంవత్సరం కార్తీకమాసం, మాఘమాసంలో మహాశివరాత్రి సందర్భంగా ఇక్కడికి వచ్చే భక్తులందరికీ అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందని ప్రజలు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు తిరివీధి శకుంతలమ్మ, చక్రపాణి, సుంకయ్య, సత్యనారాయణ, సాయిశ్రీ, బీరప్ప తదితరులు పాల్గొన్నారు.

# హరహర మహాదేవ శంభోశంకర

- శివనామస్మరణంతో మారమ్రోగిన బ్రహ్మగుండం శైవక్షేత్రం
- అంగరంగ వైభవంగా శివపార్వతుల కళ్యాణ మహోత్సవం
- 17వ తేదిన రథోత్సవం


స్వామి వారికి అభిషేకం చేస్తున్న కంగాటి శ్రీదేవమ్మ, కుటుంబ సభ్యులు

**వెల్దుర్తిరూరల్, మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైన వెల్దుర్తి పట్టణానికి నాలుగు కిలో మీటర్ల దూరంలో వెలసిన శ్రీకామేశ్వరిదేవి సహిత బ్రహ్మగుండేశ్వరస్వామి శైవక్షేత్రం శివనామస్మరణంతో మారమ్రోగింది. కొత్త కోనేరులో భక్తులు స్నానం ఆచరించి, క్యూలైన్ ద్వారా శ్రీకామే శ్వరిదేవి సహిత బ్రహ్మగుండేశ్వరస్వామి అమ్మవార్లను ఉమ్మడి కర్నూలు, నంద్యాల జిల్లాలతోపాటు కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు తెల్లవారుజాము నుండి అభిషేకం కుంకు మార్చనలతో దర్శనం చేసుకున్నారు. రాత్రి 12:45 గంటలకు వృశ్చిక లగ్నంలో లింగోద్భవ కాలమున అంగరంగ వైభవంగా శివపార్వతుల కళ్యాణ మహోత్సవం గ్రామపెద్దల సమక్షం లో నిర్వహించినట్లు బొమ్మన రాజశేఖర్‌రెడ్డి తెలిపారు. జాగరణ సందర్భంగా సర్కిల్ ఇన్స్‌పెక్టర్ యుగంధర్, ఎస్సై ఎం.నరేష్‌ల ఆద్వర్యంలో పోలీసు బందోబస్తు గట్టిగా ఏర్పాటు చేశారు. భక్తులకు ఎలాంటి ఇబ్బం దులు తలెత్తకుండా ట్రాఫిక్ సమస్యను ఎప్పటికప్పుడు క్లియర్ చేశారు. 16వ తేదిన గణపతిపూ జ, స్వామి వారికి ప్రత్యేక పూజలు, 17వ తేది సాయంత్రం 6:18 గంటలకు శ్రీబ్రహ్మేశ్వరస్వామి, గౌరీదేవి, గంగాదేవి అమ్మవారి ఉత్సవ మూర్తులతో కలిసి రథోత్సవం నిర్వహిస్తున్నట్లు పెద్దలు తెలిపారు. 18వ తేదిన ఉదయం 9 గంటల నుండి 11:00 గంటల వరకు వసంతోత్స వం నిర్వహిస్తున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు. రాత్రి 7:30గంటలకు గ్రామం లోని పురవీధులలో గ్రామోత్సవం నిర్వహిస్తున్నట్లు గ్రామపెద్దలు తెలిపారు.

**బ్రహ్మగుండేశ్వరస్వామి, అమ్మవార్లక ప్రత్యేక పూజలు**

**వెల్దుర్తిరూరల్, మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైన వెల్దుర్తి పట్టణ సమీపంలోని శ్రీకామేశ్వరిదేవి సహిత బ్రహ్మగుండం క్షేత్రం నందు ఆదివారం మహాశివరాత్రి సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ కుటుంబ సమేతంగా వచ్చి శ్రీకామేశ్వరిదేవి సహిత బ్రహ్మగుండేశ్వరు డికి అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. పూజ అనంతరం ఆలయ అర్చకులు శ్రీదేవమ్మకు శాలువతో సన్మానించి, స్వామి వారి చిత్రపటాన్ని, తీర్థప్రాసదాలు అందజేశారు. కార్యక్రమంలో రాష్ట్ర వైకాపా నాయకులు కొత్తూరు వెంకటేశ్వర్‌రెడ్డి, సొసైటీ సింగిల్‌విండో మాజీ చైర్మన్ కె.వంశీరెడ్డి, జడ్పిటిసి దాదిపోగు సుంకన్న, నర్సింగ్ అశోక్‌కుమార్‌రెడ్డి, పుల్లగుమ్మి నాగార్జునరెడ్డి, ఎస్.పేరేముల సర్పంచ్ రాధాకృష్ణారెడ్డి, నార్లాపురం సర్పంచ్ బి.కోటిరెడ్డి, బింగిదొడ్డి జగన్‌మోహన్‌రెడ్డి, చక్రపాణిరెడ్డి, విక్రమ్‌సింహారెడ్డి, అశోక్‌రెడ్డి, కృష్ణాపురం ఎల్లస్వామి, గోవర్ధనగిరి కేశవ్, రంగన్న, వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


శ్రీనీలకంఠేశ్వరస్వామి దర్శనం కొరకు తరలివచ్చిన భక్తులు

**ప్యాపిలి, మేజర్‌న్యూస్:** మహాశివరాత్రి పండుగను పురస్కరించుకొని ఆదివారం పట్టణంతో పాటు మండలంలోని ఆయా గ్రామాలలోని శివాలయాలు భక్తులతో కోలాహలంగా మారింది. శివరాత్రి జాగారణను పురస్కరించుకొని తెల్లవారుజాము నుండే భక్తులు శైవక్షేత్రాలకు చేరుకొని స్వామి వారికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు గావించారు.

**డోన్‌రూరల్, మేజర్ న్యూస్:** డోన్ పట్టణ సమీపంలో వెలసిన కొత్తబుగ్గ, పాతబుగ్గ రామలింగేశ్వరస్వామి ఆలయాలలో మహాశివ రాత్రి ఉత్సవాలు ఆదివారం ఘనంగా ప్రారంభమైయ్యాయి. స్వామి వారికి అభిషేకాలు, ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

## భక్తి చాటుకున్న వృద్ధుడు

డోన్, మేజర్‌న్యూస్: మహాశివ రాత్రి పండుగ సందర్భంగా పట్టణ ంలోని కొండపేటకు చెందినవృద్ధుడు దస్తగిరి తన భక్తిని చాటుకున్నారు. కొండపై ఉన్న ఆంజనేయస్వామి ఆల యానికి 20లీటర్ల నీటితో ఉన్న బిందెను స్వయంగ భుజాన మో సుకొని కొండపైకి ఎక్కాడు. అనంతరం స్వామి వారి ఆల యం ఎదురుగా ఉన్న ధ్వజస్తం భానికి, ఆలయంలో కొలువైన స్వామి వారికి తాను మోసుకొచ్చి న నీటితో అభిషేకం చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంత రం దస్తగికి మాట్లాడు తూ ప్రజ లు సుఖసంతోషాలతో జీవించాలని స్వామివారిని వేడుకున్నట్లు తెలిపారు.


నీటి బిందెతో కొండను ఎక్కుతున్న వృద్ధుడు దస్తగిరి

# నంద్యాల అభివృద్ధియే ప్రభుత్వ ధ్యేయం

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** నంద్యాల పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస ఆద ర్శంతమైన మున్సిపాలిటీగా తీర్చిదిద్దడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర న్యాయ శాఖ మంత్రి ఫరూక్ పేర్కొన్నారు. ఆదివారం పట్టణంలోని శ్రీనివాససెంటర్ నుంచి సంజీవనగర్‌గేట్ వరకు సిసి రోడ్డు పనులను మంత్రి ఫరూక్ పరిశీలించారు. ఈసందర్భంగా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ రహదారి నిర్మాణంలో ఎక్కడా నాణ్యత లోపింకూడదని ప్రజలకు సుదీర్ఘకాలం ఉపయోగపడేలా పటిష్టంగా నిర్మించాలన్నారు. దీనివల్ల ప్రజలకు ఇబ్బందులు తొలగుతాయన్నారు. ఈకార్యక్రమంలో నంద్యాల మండల టీడీపీ కన్వీనర్ విశ్వనాథరెడ్డి, నీటి సంఘాల చైర్మన్ చాబోలు ఇలియాస్ చంద్రరెడ్డి, కాంట్రాక్టర్ పబ్బతి వేణు, ప్రసాద్‌రెడ్డిలు పాల్గొన్నారు.


శ్రీనివాససెంటర్‌లో సీసీ రోడ్ల నిర్మాణాన్ని పరిశీలిస్తున్న మంత్రి ఫరూక్

**ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం**

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని వాటిని త్వరితగతిన పరిష్కరించడమే ధ్యేయంగా రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఫరూక్ కృషి చేస్తున్నారు. ఆదివారం పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన వారి సమస్యలను తెలుసుకుని అర్జీలను మంత్రి స్వీకరించారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజల చెంతకే పాలనను తీసుకుని రావాలన్నది మన ప్రభుత్వ సంకల్పం అని ప్రజా సమస్యల పరిష్కారంతో అధికారులు ఎటువంటి నిర్లక్ష్యం వహించకూడదన్నారు.

## నాగేశ్వర స్వామి రథోత్సవానికి ఆహ్వానం



గౌరు చరితారెడ్డికి ఆహ్వాన పత్రికను అందచేస్తున్న ఉత్సవ కమిటీ సభ్యులు

**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని నన్నూరు గ్రామంలో ఈ నెల 17న జరుగను న్న శ్రీ నాగేశ్వర స్వామి దేవాలయ తేరు రథోత్సవానికి పాణ్యం ఎమ్మెల్యే, నంద్యాల జిల్లా టిడిపి అధ్యక్షురాలు గౌరు చరితారెడ్డిని ఉత్సవ కమిటీ సభ్యులు ప్రత్యేకంగా ఆహ్వానించారు. ఆలయ ఉత్సవాలను వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని కమిటీ స భ్యులు తెలిపారు. రథోత్సవాన్ని విజయవంతం చేయాలని గ్రామ ప్రజలు, భక్తులను కమిటీ సభ్యులు కోరారు. ఈ కార్యక్రమంలో నన్నూరు గ్రామ టిడిపి నాయకులు విశ్వేశ్వర్ రెడ్డి, పాణ్యం బిసి సెల్ ఉపాధ్యక్షులు తలారి విజయుడు, ఎల్ఐసి మద్దయ్య, భూపాల్ రెడ్డి, కృష్ణా రెడ్డి, బాష, జయన్న తదితరులు పాల్గొన్నారు.

## నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలి



కౌన్సిలింగ్ నిర్వహిస్తున్న పోలీసులు

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** రౌడీషీటర్లు నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ అన్నారు. ఎస్పీ ఆదేశాల మేరకు ఆదివారం జిల్లాలోని అన్ని పోలీస్‌స్టేషన్‌ల పరిధిలోని రౌడీషీటర్లు, నేరచరిత్ర గల వారికి కౌన్సిలింగ్ నిర్వహించారు. రౌడీషీటర్లు సత్ప్ర వర్తనతో జీవించాలని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని సూచించారు. ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాల్లో పాల్గొంటే తప్పనిసరిగా చట్టప్రకారం కఠిన చర్యలు తప్పవని పోలీసు అధికారులు హెచ్చరించారు.

## రక్తదాన సేవలపై నటుడు సెల్వరాజ్ ప్రశంసలు



మాట్లాడుతున్న నటుడు సెల్వరాజ్

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** సినీ, బుల్లితెర నటుడు సెల్వరాజ్ ఆదివారం నంద్యాలలో పర్యటించారు. పట్టణంలోని నంద్యాల బ్లడ్ బ్యాంక్ సెంటర్‌ను సందర్శించి వారు నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలను పరిశీలించారు. నిర్వాహకులు అచ్చు ఆహ్వానం మేరకు వచ్చినట్లు సెల్వరాజ్ తెలిపారు. ఈ సందర్భంగా నటుడు సెల్వరాజ్ మాట్లాడుతూ అత్యవసర సమయాల్లో పేదలకు ఉచితంగా రక్తదానం చేయడం గొప్ప సేవ అని కొనియాడారు. రక్తదానంతో పాటు పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న నిర్వాహకులను అభినందించారు. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ఓంకార క్షేత్రం అర్చకులు భరత్ ఆహ్వానం మేరకు స్వామి వారి దర్శనానికి వెళ్తున్నట్లు తెలిపారు.

## అవగాహన సదస్సు




మాట్లాడతున్న ఎస్‌డి పిఐ నాయకులు

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ఎస్‌డిపిఐ నంద్యాల జిల్లా కమిటి ఆధ్వర్యంలో అభ్యర్ధులకు అవగాహన సదస్సు నిర్వహిం చారు. జిల్లా అధ్యక్షులు మహమ్మద్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో పార్టీ అభ్యర్ధులు, నాయకులు, కార్యకర్తలకు ఎన్నికలపై దిశ నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జహీర్ అక్బర్, రాష్ట్ర కార్యదర్శి మహమ్మద్, రాష్ట్ర వర్కింగ్ కమిటి సభ్యుడు అడ్వకేట్ హుస్సేన్, తదితరులు మాట్లాడుతూ స్థానిక సంస్థలు ఎన్నికలు ప్రజలకు నేరుగా సేవ చేసే ఎన్నికలు అని అన్నారు. అభ్యర్థులు ప్రజల సమస్యలను అర్థం చేసుకుని పారదర్శకత, నైతికతతో పని చేయాలని అన్నారు. ఎన్నికల నియమావళి, ప్రచార విధానం, పార్టీ సిద్ధాంతాలపై నాయకులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి ఫరూక్‌ను సత్కరించిన శ్రీకాళికాంబ ఆలయ చైర్మన్



మంత్రి ఫరూక్‌ను సత్కరిస్తున్న బింగుమళ్ల సుబ్బలక్ష్మయ్య, కుటుంబ సభ్యులు

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** నంద్యాల పట్టణంలోని ప్రముఖ ఆలయమైన శ్రీ కాళికాంబ చంద్రశేఖర స్వామి దేవస్థానానికి పాలక మండలి చైర్మన్‌గా నియమించబడ్డ బింగుమళ్ల సుబ్బలక్ష్మయ్య ఆదివారం మంత్రి ఎన్ఎండి ఫరూక్‌ను ఘనంగా సత్కరించారు. మంత్రి కార్యాలయంలో చైర్మన్ సుబ్బలక్ష్యయ్య, ఆయన కుటుంబ సభ్యులు మంత్రిని కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో వసుందరదేవి, బింగుమళ్ల శ్యాంసుందర్‌గుప్త, 12వ వార్డు కౌన్సిలర్ శ్యాంసుందర్‌లాల్, టీడీపీ నాయకులు, న్యాయవాది గంగిశెట్టి రాజేష్, రమణ తదితరులు పాల్గొన్నారు.

# మైనార్టీలకు భారీ నిధులు కేటాయింపుపై హర్షం

- మంత్రి ఫరూక్‌ను సన్మానించిన ముస్లిం నాయకులు





మంత్రి ఎన్ఎండి ఫరూక్‌ను సన్మానిస్తున్న ముస్లీం మైనార్టి నాయకులు

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర బడ్జెట్‌లో ముస్లీం మైనార్టిల సంక్షేమానికి రూ.6090 కోట్లు కేటాయించడం పట్ల నంద్యాల ముస్లీం మైనార్టి నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఆదివారం టూ టౌన్ 19వ వార్డు టీడీపీ ఇన్‌చార్జ్ మహమ్మద్ రఫీ ఆధ్వర్యంలో రాష్ట్ర న్యాయ, మైనార్టి శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్‌ను స్థానిక టీడీపీ కార్యాలయంలో నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా రఫీ మాట్లాడుతూ మైనార్టిల అభివృద్ధికి గతంలో ఎన్నడూ లేని విధంగా భారీ నిధులు కేటాయించడం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి ఎన్ఎండి ఫరూక్‌ల చిత్తశుద్ధికి నిదర్శనమని అన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ మైనార్టిల సామాజిక, ఆర్థిక, విద్యాభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. ఈ నిధులతో యువతకు ఉపాధి అవకాశాలు, విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు, మౌలిక సదుపాయాల కల్పన వేగవంతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముస్లీం మైనార్టి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# శంకరమల్లేశ్వరస్వామి ఆలయ అభివృద్ధికి కృషి

**– స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే గిత్త జయసూర్య**



స్వామి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే

**జూపాడుబంగ్లా, మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని తూడిచెర్ల గ్రామంలో వెలసిన శ్రీభ్రమరాంబ సమేత శంకరమల్లేశ్వర స్వామి శివరాత్రి బ్రహోత్సవాలలో భాగంగా రాష్ట్ర యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ వెంకటేశ్వర్లు ఆహ్వానం మేరకు బ్రహోత్సవాలకు నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయన ఆలయ ప్రాంగణం చేరుకొగానే ఆలయ మర్యాదలతో ఆలయ పురోహితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి స్వామి అమ్మవార్లకు ఎమ్మెల్యే పట్టువస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం 3లక్షల రూపాయలతో దేవాయాలకు వచ్చే భక్తుల సౌకర్యార్థం నిర్మించిన మరుగుదొడ్లను ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ శ్రీభ్రమరాంబ శంకరమల్లేశ్వరస్వామి దేవాలయానికి అభివృద్ధికి రానున్న రోజుల్లో తనవంతు కృషి చేస్తానని రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆలయాలు, మసీదు, చర్చిల అభివృద్ధి చేయడానికి ముందుంటారని అందులో భాగంగా ఈ ఆలయ అభివృద్ధికి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తానని ఆయన అన్నారు. అనంతరం ఆలయ కమిటి వెంకటేశ్వరయాదవ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే గిత్త జయసూర్యను టిడిపి నాయకులను శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకుడు మాండ్ర సురేంద్రనాథ్‌రెడ్డి, మండల కన్వీనర్ మోహన్‌రెడ్డి, మార్కెట్‌యార్డ్ చైర్మన్ ప్రసాద్‌రెడ్డి, సొసైటీ చైర్మన్ శ్రీనివాసులు, జిల్లా ఉపాధ్యక్షురాలు ప్రసన్న లక్ష్మీ, రవికాంత్, రమణారెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, రవికుమార్ యాదవ్, నారాయణరెడ్డి, లక్ష్మణగౌడు, కృష్ణారెడ్డి, వీరారెడ్డి, ప్రభాకర్ రెడ్డి, శాలు, సుబ్బయ్య, శివరామిరెడ్డి, పుల్లన్నయాదవ్, నీటిసంఘం చైర్మన్ శంకర్, సపంత్, మహమ్మద్, తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## శివయ్య నామస్మరణతో మారుమ్రోగిన శైవక్షేత్రాలు



భక్తులతో కిక్కిరిసిన శివాలయం

**జూపాడుబంగ్లా, మేజర్‌న్యూస్ :** జూపాడుబంగ్లా మండల కేంద్రంలోని అన్ని గ్రామాలలో ఉన్న శైవక్షేత్రాలు భక్తులతో కిక్కిరిసి ఓం నమశ్శివాయ శివయ్య నామ స్మరణతో మారు మ్రోగాయి. మహాశివరాత్రి వేడుకల్లో భాగంగా గ్రామాలలోని శివాలయాలు ప్రత్యేకంగా అలంకరించారు. ఉదయం నుండే శివాలయాలకు భక్తులు తరలివచ్చారు. ప్రత్యేక పూజాలు నిర్వహించి స్వామివారి కృపకు పాత్రులయ్యారు. ఈరోజు శివుడికి ప్రత్యేకమైన రోజు అని ఈ రోజు స్వామివారిని ఉపవాసంతో పూజిస్తే సకలదోషాలు తొలగి మంచి చేకూరుతుందని భక్తులు అన్నారు.

# పిల్లల ఆరోగ్యమే లక్ష్యం

- నులి పురుగు నిర్మూలనకు సమగ్ర కార్యాచరణ
- జిల్లా వ్యాప్తంగా 1-19 సంవత్సరాల్లోపు పిల్లలందరికి ఆల్బెండజోల్ మాత్రలు
- డిఎంహెచ్ఓ వెంకటరమణ



డిఎంహెచ్ఓ వెంకటరమణ

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** పిల్లల ఆరోగ్య రక్షణకు జిల్లాలో సమగ్ర కార్యాచరణ చేపట్టినట్లు జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డా.ఆర్.వెంకటరమణ తెలిపారు. ఫిబ్రవరి 17న నిర్వహించనున్న జాతీయ నులి పురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా 1-19 సంవత్సరాల్లోపు వయస్సు గల పిల్లలందరికి ఆల్బెండజోల్ 400 మి.గ్రా మాత్రలు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. పిల్లల్లో రక్తహీనత, పోషకాహార లోపం, ఆకలి మందగించడం, నీరసం వంటి సమ్యలకు క డుపులో నులి పురుగులే ప్రధాన కారణమని అన్నారు. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో మధ్యాహ్నం భోజనం అనంతరం మాత్రలు మింగించనున్నట్లు తెలిపారు. పాఠశాలకు హాజరుకాని పిల్లలకు ఆశా కార్యకర్తలు, ఆరోగ్య సిబ్బంది ద్వారా ఇంటింటికి వెళ్లి మాత్రలు అందజేస్తారని వివరించారు. మాత్రలు పూర్తిగా సురక్షితమై నవని, అరుదుగా స్వల్ప అసౌకర్యం కలిగినా వైద్య సిబ్బంది అందుబాటులో ఉంటారని తెలిపారు. నులి పురుగులు తొలిగితే పిల్లల ఆరోగ్యం మెరుగుపడి బరువు పెరగడం, రక్తహీనత తగ్గడం, చదువులో ఏకాగ్రత పెరగడం జరుగుతుందని తెలిపారు. ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు తప్పనిసరిగా మింగించాలని ఆరోగ్యవంత మైన తరంను నిర్మించడంలో భాగస్వామ్యులు కావాలని విజ్ఞప్తి చేశారు.

# పటిష్టమైన భద్రతా చర్యలు

◆ నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్



భద్రత ఏర్పాట్లను పరిశీలిస్తున్న నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్

**శ్రీశైలం,మేజర్‌న్యూస్:** శ్రీశైలంలో జరుగుతున్న మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని భక్తులకు భద్రత,రక్షణ దృష్ట్యా కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడంతో పాటు పటిష్ట భద్రతా చర్యలు తీసుకోవడం జరిగిందని నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ పేర్కొన్నారు.శ్రీశైలంలో భద్రత ఏర్పాట్లలో భాగంగా అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సిబ్బందిని అప్రమత్తం చేస్తూ క్యూలైన్సు,లడ్డు కౌంటర్ ,వీఐపీ ఎంట్రన్స్, హరిహరరాయ గోపురం,శివాజీ గోపురం,పార్కింగ్ ప్రదేశాలు, ఆలయపరిసర ప్రాంతాలలో పర్యటించి పోలీస్ అధికారులకు సిబ్బందికి పలు సూచనలు చేయడం జరిగింది.అనంతరం కమాండ్ కంట్రోల్ నుండి భద్రతను పర్యవేక్షిస్తూ సిబ్బందికి పలు సూచనలు చేశారు.


## రూపాల సంగమేశ్వరుడిని దర్శించుకున్న కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** నగర శివారులో తాలుక పిఎస్‌లో ఉన్న జగన్నాథ గట్టు పై ఉన్న రూపాల సంగమేశ్వర స్వామిని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదివారం దర్శించుకున్నారు. ఆలయ నిర్వాహకులు ఎస్పీకి స్వాగతం పలికి ప్రత్యేక పూజలు చేయించారు. ఈ సందర్భంగా అక్కడున్న సెక్యూరిటీని అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పోలీసులు చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు.



హారతి తీసుకుంటున్న ఎస్పీహారతి తీసుకుంటున్న ఎస్పీ

## వసతి గృహ నిర్మాణానికి రూ.2.11 లక్షల విరాళం



విరాళం అందజేస్తున్న భక్తులు

**పాణ్యం, మేజర్‌న్యూస్ :** ప్రముఖ పుణ్యక్షేత్రం, లక్షలాది భక్తులు ఆరాధ్య దైవమైన పాణ్యం మండలం ఎస్.కొత్తూరు గ్రామంలో వెలిసిన శ్రీ సుబ్రమణ్యేశ్వర స్వామి దేవస్థానంలో భక్తుల సౌకర్యార్థం నిర్వహిస్తున్న అతిథి వసతి గృహం నిర్మాణానికి రూ.2,11,116లు ఆదివారం భక్తులు విరాళంగా సమర్పించినట్లు ఈఓ రామకృష్ణ తెలిపారు. బనగానపల్లె పట్టణం మంగలవారం వీధికి చెందిన చిన్ననాగరాజు, లక్ష్మీసరస్వతి కుమారుడు సురేంద్రబాబు, లావణ్య కుటుంబ సభ్యులు రూ.1,11,116లు, అదే విధంగా నంద్యాల పట్టణం సంజీవనగర్‌కు చెందిన మద్దాల యుగంధర్, ఉమా దంపతుల కుమారుడు, కుమార్తె గోవింద, తులసిలు రూ.1 లక్ష విరాళంగా సమర్పించారు. వారికి ఆలయ మర్యాదలతో స్వామి వారికి అభిషేకాలు, అర్చనలు, విశేష పూజలు నిర్వహించారు. భక్తులను శేషవస్త్రాలు, పూలమాలలతో సత్కరించి స్వామి వారి చిత్రపటం, తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు నారాయణ స్వామి, గ్రామ పెద్దలు మిలటరీ సుబ్బారెడ్డి, సిబ్బంది సుబ్బారెడ్డి, దాతల కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శివరాత్రి బ్రహ్మోత్సవాలు

◆ తెల్లవారుజామున 2.20 గంటలకు మొదటి దర్శనం ప్రారంభం
◆ భక్తులకు సమగ్ర సదుపాయాలు
◆ పాగాలంకరణకు 8 వేల మందికి అనుమతి
◆ నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి



ఆలయ ప్రాంగణంలో శివసేవకులకు సూచనలు చేస్తున్న జిల్లా కలెక్టర్ రాజకుమారి

**శ్రీశైలం, మేజర్‌న్యూస్:** మహా శివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవస్థానంలో శివరాత్రి పర్వదినాన తెల్లవారుజామున 2.20 గంటల నుంచే మొదటి దర్శనం ప్రారంభమైనట్లు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి తెలిపారు. ఆదివారం దేవస్థానంలో జరుగుతున్న మహాశివరాత్రి ఏర్పాట్లను కలెక్టర్ స్వయంగా జాయింట్ కలెక్టర్‌తో కలిసి పరిశీలించారు. స్వామివారు,అమ్మవార్ల దర్శనార్థం ఏర్పాటు చేసిన క్యూ లైన్లు, భక్తుల రద్దీ,మౌలిక సదుపాయాల నిర్వహణ తదితర అంశాలను ప్రత్యక్షంగా పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. భక్తుల రాక నిరంతరం పెరుగుతున్న నేపథ్యంలో ఎలాంటి చిన్న ఇబ్బందులు కూడా తలెత్తకుండా సమగ్ర చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ తెలిపారు. ప్రతి భక్తుడు స్వామి అమ్మవార్ల దర్శనం సంతృప్తికరంగా చేసుకునే విధంగా అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. క్యూ లైన్లలోని చిన్నపిల్లలకు పాలు, బిస్కెట్లు పంపిణీ సీనియర్ సిటిజన్స్,వికలాంగులకు ప్రత్యేక సౌకర్యాలు,క్యూ లైన్లలో ఆరోగ్య సమస్యలు తలెత్తిన వారికి తక్షణ వైద్య సహాయం ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టామని కలెక్టర్ తెలిపారు.పాగాలంకరణ కార్యక్రమానికి దాదాపు 7 నుండి 8 వేల మంది భక్తులను అనుమతించేందుకు చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ తెలిపారు. ముఖ్యంగా శివదీక్షాపరులతో పాటు ఇతర భక్తులకు కూడా అవకాశమివ్వాలని నిర్ణయించామని వెల్లడించారు. భక్తులందరూ శివనామ స్మరణతో, సమయపాలన పాటిస్తూ దర్శనం చేసుకుని నిండు ఆయురారోగ్యాలతో స్వగ్రామాలకు చేరుకోవాలని జిల్లా యంత్రాంగం తరపున కలెక్టర్ ఆకాంక్షించారు. శ్రీశైల క్షేత్రంలో ఒక్కరోజు నిద్రిస్తే అనేక యుగాల పుణ్యఫలం లభిస్తుందని విశ్వాసంతో దాదాపు 2.50 లక్షల మంది భక్తులు ప్రస్తుతం క్షేత్రంలో ఉన్నారని కలెక్టర్ తెలిపారు.భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా 30 పడకల ఆసుపత్రి,7 అత్యవసర అంబులెన్సులు విస్తృత తాగునీటి సౌకర్యం,పారిశుద్ధ్య నిర్వహణకు ప్రత్యేక బృందాలు,30 నీటి ట్యాంకుల ద్వారా టాయిలెట్లకు నిరంతర నీటి సరఫరా అదేవిధంగా 46 కిలోమీటర్ల కాలినడక పాదయాత్ర మార్గంలో గుర్తించిన 13 ప్రదేశాల్లో తాగునీరు, పారిశుద్ధ్య సదుపాయాలు, టాయిలెట్లు,వైద్య సహాయం, చలువ పందిళ్లు ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు.ఎండ తీవ్రత దృష్ట్యా భక్తులు ఎక్కువసేపు ఎండలో నిల్చోకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని కూడా కలెక్టర్ సూచించారు. మహాశివరాత్రి సందర్భంగా జిల్లా యంత్రాంగం సమన్వయంతో పనిచేస్తూ భక్తులకు సౌకర్యవంతమైన దర్శనం కల్పించేందుకు కట్టుబడి ఉందని కలెక్టర్ స్పష్టం చేశారు.

# గురజాలలో భారత మాజీ క్రికెటర్ అభిమన్యు మిథున్

◆ రూ. 2 లక్షలతో పంచలోహ విగ్రహాలు ప్రదానం



ఉత్సవ విగ్రహాలతో ఊరేగింపుగా వస్తున్న అభిమన్యు మిథున్

**ఎమ్మిగనూరు, మేజర్‌న్యూస్ ప్రతినిధి:** మహా శివరాత్రి ఉత్సవాల్లో మాజీ భారత క్రికెటర్ అభిమన్యు మిథున్ నందవరం మండలం గురజాల గ్రామంలో వారి ఇంటి ఇలవేల్పు శ్రీ రామలింగేశ్వర స్వామిని దర్శించుకున్నారు. మిథున్ కుటుంబంలో పూర్వపు పెద్దలది గురజాల గ్రామం కావడం.. వారు కర్ణాటక రాష్ట్ర రాజధాని బెంగళూరులో నివాసం ఉండటం జరుగుతుంది. ప్రతి ఏటా శివరాత్రి ఉత్సవాలకు మిథున్ కుటుంబ పెద్దలు విచ్చేసి భక్తులకు సామాజిక సేవలు అందించడం. అన్నదాన కార్యక్రమాలు, ఉపవాస దీక్షలు ఉన్న భక్తులకు ఫలం, ప్రసాదం అందించడం ఆ కుటుంబం ఆనవాయితీగా ప్రతి ఏటా నిర్వహించడంతో పాటు ఆలయ అభివృద్ధిలో తమ వంతుగా పాలుపంచుకుంటూ వస్తున్నారు. కుటుంబం పెద్దలు మొక్కుల్లో భాగంగా అభిమన్యు మిథున్ ఆదివారం ఆలయానికి రూ. 2 లక్షలు విలువ చేస్తే శివ, పార్వతుల ఉత్సవ విగ్రహాలు( పంచలోహం) అందించారు. మంగళవాయిద్యాలతో ఉత్సవ విగ్రహాలను స్వయంగా గ్రామ వీదుల్లో భక్తులకు దర్శనం అందిస్తూ ఆలయంలో ఈఓ రాంప్రసాద్ కు విగ్రహాలను అందించారు. వారికి ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలికి స్వాముల వారి దర్శన భాగ్యం కల్పించడం జరిగింది. ఈ ఉత్సవ విగ్రహాలను మహాశివరాత్రి పర్వదినాన పార్వతీ, పరమేశ్వరుల కళ్యాణ ఉత్సవంలో ఉంచి ఉత్సవాలు నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. అభిమన్యు మిథున్ మాట్లాడుతూ మా పూర్వపు పెద్దలు గ్రామంలో ఉండేవారని వారు ఇంటి ఇలవేల్పుగా శ్రీ రామలింగేశ్వర స్వామికి ఏటా మొక్కులు తీర్చుకుంటూ వస్తున్నారని తెలిపారు. ఉత్సవ విగ్రహాల ఊరేగింపులో గ్రామ పెద్దలు, భక్తులు మిథున్ తండ్రి దాసవల్లి పాల్గొన్నారు.

## కాళికాంబ చంద్రశేఖర స్వామి ఆలయ చైర్మన్‌గా సుబ్బలక్ష్మయ్య



బింగుమళ్ల సుబ్బలక్ష్మయ్య

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** నంద్యాల పట్టణంలోని శ్రీకాళికాంబ చంద్రశేఖర స్వామి దేవస్థానం చైర్మన్‌గా బింగుమళ్ల సుబ్బలక్ష్మయ్య ఎన్నికయ్యారు. ఈ మేరకు దేవాదాయ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. రెండోసారి దేవస్థానం చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టనున్న బింగుమళ్ల సుబ్బలక్ష్మయ్య. త్వరలో ప్రమాన స్వీకారం ఉంటుందని ఆయన తెలిపారు.

## 17, 18 తేదీల్లో వైఎస్ షర్మిల 'ఉపాధి హామీ పరిరక్షణ యాత్ర'

◆ ఏఐసీసీ సభ్యుడు లక్ష్మీనరసింహ యాదవ్



**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వై.ఎస్. షర్మి ల రెడ్డి ఈనెల 17, 18 తేదీల్లో ఉమ్మడి కర్నూలు, నంద్యాల జిల్లాల్లో 'ఉపాధి హామీ పరిరక్షణ యాత్ర' చేపట్టనున్నట్లు ఏఐసీసీ సభ్యుడు జెంగిటి లక్ష్మీనరసింహ యాదవ్ ఒక ప్రకటనలో తెలిపారు. బీజేపీ ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసేందు కు కుట్ర పన్నుతోందని, ఇలాంటి చర్యలకు వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ పోరాడుతుందని పేర్కొన్నారు.

**పర్యటన వివరాలు ఇలా :** 17వ తేదీ మంగళ వారం కర్నూలు జిల్లా కొడుమూరు నియోజకవర్గంలోని గార్గేయపురం గ్రామంలో సాయంత్రం 4 గంటలకు యాత్ర ప్రారంభమవుతుంది. 18వ తేదీ ఉదయం 10 గంటలకు నంద్యాల జిల్లా కానాలపల్లెలో 'రచ్చబండ' నిర్వహిస్తారు. సాయంత్రం 5 గంటలకు సిరివెళ్ల పట్టణంలో యాత్ర కొనసాగుతుంది.

**ఉపాధి హామీ పథకాన్ని కాపాడుకుందాం.. :** ఉపాధి హామీ పథకాన్ని కాపాడుకునేందుకు ప్రతి గ్రామంలోనూ ఉద్యమ రూపంలో పోరాటం చేయాల్సిన అవసరం ఉందని లక్ష్మీనరసింహ యాదవ్ పిలుపునిచ్చారు. ఈ యాత్రను కాంగ్రెస్ కార్యకర్తలు, వైఎస్సార్ అభిమానులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.